గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GTV GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సి ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GTV GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 210, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, శనివారం - 316 - సెప్టెంబర్ - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## అభివృద్ధి, శాంతిభద్రతలకు భరోసా..
## బీజేపీ జమ్మూకశ్మీర్ మేనిఫెస్టో విడుదల

- 'మా సమ్మాన్ యోజన' అనే పథకం తీసుకువస్తామని బీజేపీ హామీ
- 370 అధికరణ రద్దు చారిత్రక నిర్ణయం

## రెజ్లింగ్ రింగ్ నుంచి ఎన్నికల బరిలో వినేష్ ఫొగట్




హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో చేరిన రెజ్లర్లు

రెండు రోజుల క్రితం రాహుల్ గాంధీతో భేటీ అయిన ఫొగట్, పునియా

జులానా నియోజకవర్గం నుంచి ఫొగాట్ పోటీ చేస్తారని ప్రచారం

న్యూఢిల్లీ,: పారిస్ ఒలింపిక్స్ 2024లో అనర్హత వేటుకు గురైన భారత మహిళా రెజ్లర్ వినేష్ ఫొగట్.. సంచలనాలకు తెర తీశారు. రాజకీయాల్లోకి అడుగు పెట్టబోతోన్నారు.

## జైనూర్ ఆదివాసి బాధితురాలిని పరామర్శించిన బీఆర్ఎస్ నేతలు




- జైనూర్ ఘటన అత్యంత దారుణమన్న హరీశ్ రావు
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇలాంటి ఘటనలు పెరిగాయని విమర్శ
- బాధితురాలి ఒళ్ళంతా గాయాలు కనిపిస్తున్నాయన్న సునీతా లక్ష్మారెడ్డి

హైదరాబాద్, : కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలానికి చెందిన ఆదివాసి మహిళను బీఆర్ఎస్ నేతలు హరీశ్ రావు, సునీతా లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి

## ఖమ్మంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ఏరియల్ సర్వే...
# రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కితాబు

- ఖమ్మం, పాలేరు, మధిర ముంపు ప్రాంతాల్లో ఏరియల్ సర్వే
- రైతులతో మాట్లాడిన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్
- రాష్ట్ర ప్రభుత్వం నివారణ చర్యలతో ప్రాణనష్టం చాలా వరకు తగ్గిందన్న కేంద్రమంత్రి
- ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు కేంద్రం రూ.3,300 కోట్లు విడుదల




హైదరాబాద్, : కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు తెలంగాణలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్, తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో కలిసి ఖమ్మం జిల్లాలోని ఖమ్మం, పాలేరు, మధిర ముంపు ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. మున్నేరు వాగు పొంగడంతో ముంపుకు గురైన ప్రాంతాలను కేంద్రమంత్రి పరిశీలించారు. వారు పాలేరు మెయిన్ కెనాల్ వద్ద కిందకు దిగారు. అక్కడ కాల్వ తెగిపోవడంతో ఖమ్మం-సూర్యాపేట జాతీయ రహదారికి జరిగిన నష్టాన్ని కేంద్రమంత్రికి భట్టివిక్రమార్క చూపించారు. ఆ తర్వాత రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బండి సంజయ్‌తో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. వరదల కారణంగా తాము సర్వస్వం కోల్పోయామని రైతులు కేంద్రమంత్రికి తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఓ రైతు తనకు జరిగిన నష్టాన్ని వివరిస్తుండగా...

## రేవంత్ రెడ్డి కొంపముంచిన హైడ్రా..
# ఇక కాపాడడం కష్టమే




హైదరాబాద్, : తెలంగాణ రాష్ట్రంలో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంగతి మనందరికీ తెలిసిందే. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పలు వివాదాస్పద నిర్ణయాలు తీసుకుంటూ...

## కేసీఆర్ నవగ్రహ మహాయాగం
# టార్గెట్ ఫిక్స్..!!




కేసీఆర్ ఈ నెల 18వ తేదీ నుంచి జిల్లా పర్యటన

ప్రతిపక్ష పాత్ర సమర్ధవంతంగా పోషిద్దామంటూ పార్టీ నేతలకు కేసీఆర్ తాజా సూచిన


హైదరాబాద్, : మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లో వేద పండితులతో నవగ్రహ మహాయాగం చేపట్టారు. తన సతీమణి శోభతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి హొదాలో ఉన్న సమయంలో నూ కేసీఆర్ తరచూ యాగాలు చేసేవారు. ఎన్నికల్లో ఓటమి తరువాత ఎక్కుడా ఫాం హౌస్ కు కేసీఆర్ పరిమితం అవుతున్నారు.

## తిరుమల శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్..
## అన్ని టీటీడీ ఆలయాల్లో తిరుమల లడ్డూల విక్రయం

- భక్తులు ఎంతో ఇష్టపడే ప్రసాదం తిరుమల లడ్డూలు
- భక్తుల ఇష్టాన్ని సొమ్ము చేసుకుంటున్న దళారీలు
- దళారీలకు చెక్ పెట్టేందుకు అన్ని ఆలయాల్లో లడ్డూలు విక్రయిస్తున్న టీటీడీ




## జగన్ కు పాస్ పోర్ట్ కష్టాలు...లండన్ పర్యటన వాయిదా




జగన్ డిప్లొమేటిక్ పాస్ పోర్ట్ రద్దు

కోర్టు నుంచి ఎన్ఓసీ తెచ్చుకోవాలన్న పాస్ పోర్ట్ కార్యాలయం

ఎన్ఓసీ ఇప్పించాలని హైకోర్టును కోరిన జగన్ న్యాయవాది

అమరావతి,: వైసీపీ అధినేత జగన్ కు పాస్ పోర్ట్ కష్టాలు వచ్చాయి. జగన్ ముఖ్యమంత్రి పదవిని కోల్పోవడంతో ఆయన డిప్లొమేటిక్ పాస్ పోర్ట్ రద్దయింది.

## బుడమేరుకు మూడు చోట్ల గండ్లు




- వరద రూపంలో విజయవాడపై విరుచుకుపడిన బుడమేరు
- ఇప్పటివరకు రెండు గండ్లు పూడ్చిన ఏపీ ప్రభుత్వం
- మంత్రి నిమ్మల నేతృత్వంలో రాత్రింబవళ్లు కొనసాగుతున్న పనులు

అమరావతి,: విజయవాడ వరదలకు ప్రధాన కారణంగా నిలిచిన బుడమేరుకు మూడు చోట్ల గండ్లు పడిన సంగతి తెలిసిందే. మంత్రి నిమ్మల రామానాయుడు రాత్రింబవళ్లు తేడా లేకుండా బుడమేరు కట్టపై మకాం వేసి,

# చంద్రబాబు, రేవంత్ కు పీఎం మోదీ బిగ్ రిలీఫ్

- భారీ వర్షాలతో నష్టపోయిన ఏపీ, తెలంగాణకు కేంద్రం భారీ సాయం
- భారీగా పంటనష్టం జరిగిందని...సామాన్య ప్రజలు భారీగా నష్టపోయారని వివరన
- ప్రాధమిక నష్టం అంచనాలను రేవంత్ వివరన
- రెండు తెలుగు రాష్ట్రాలకు సాయంగా రూ 3,300 కోట్లను విడుదల చేస్తున్నట్లు కేంద్రం ప్రకటన



## - భారీ సాయం..!!

అమరావతి, : భారీ వర్షాలతో నష్టపోయిన ఏపీ, తెలంగాణకు కేంద్రం భారీ సాయం ప్రకటించింది. గత వారం రోజులుగా రెండు రాష్ట్రాల్లోనూ వరదలు పలు ప్రాంతాలను ముంచెత్తాయి. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వరదల ప్రభావం...నష్టం పైన ప్రధాని మోదీకి లేఖ రాసారు. ఈ వరదలకు జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరారు. తక్షణ సాయం ప్రకటించి ఆదుకోవాలని కోరారు. దీంతో, కేంద్ర విపత్తు టీంలను తెలుగు రాష్ట్రాలకు పంపారు. ఇదే సమయంలో కేంద్రం ఈ భారీ మొత్తంగా సాయంగా ప్రకటించింది.

కేంద్ర సాయం

ఏపీలోని విజయవాడ, తెలంగాణలోని ఖమ్మం ప్రాంతాలను వరద ముంచెత్తింది. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమ రాష్ట్రాల్లోని వరద పరిస్థితి...నష్టం పైన వివరిస్తూ ప్రధానికి లేఖ రాసారు. తెలంగాణలో దాదాపుగా రూ 5,400 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ వివరాలను రేవంత్ కేంద్రానికి నివేదించారు. తెలంగాణలో పర్యటించాలని ప్రధాని మోదీని కోరారు.రాష్ట్రంలో వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని అభ్యర్ధించారు. తెలంగాణ కోసం తక్షణ సాయం ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

సీఎంల అభ్యర్ధన

అదే విధంగా ఏపీ సీఎం చంద్రబాబు సైతం ప్రధాని, కేంద్ర హోం మంత్రి అమిత్ షా తో మాట్లాడారు.

## ఏపీలో వరద ప్రభావిత ప్రాంతాల్లో
## కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పర్యటన




నిన్న రాష్ట్రానికి వచ్చిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి

వరద ముంపు ప్రాంతాల ఏరియర్ సర్వే

ఇవాళ క్షేత్రస్థాయిలో పర్యటన

రైతుల కష్టాలను స్వయంగా చూశానన్న శివరాజ్ సింగ్ చౌహాన్



అమరావతి,: కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నిన్న విజయవాడ వచ్చిన సంగతి తెలిసిందే. వరద ముంపు ప్రాంతాల్లో ఆయన ఏరియల్ సర్వే నిర్వహించారు. ఇవాళ ఆయన వరద ప్రభావిత ప్రాంతాల్లో క్రేతస్థాయిలో పర్యటించారు. కృష్ణా జిల్లా కేసరపల్లిలో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. నష్టపోయిన పంటల వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.

## రెజ్లింగ్ రింగ్ నుంచి ఎన్నికల బరిలో వినేష్ ఫొగట్

మొదటి పేజి తరువాయి

రాజకీయాల్లోకి అడుగు పెట్టబోతోన్నారు. రెజ్లింగ్ రింగ్ నుంచి ఎన్నికల బరిలో దిగబోతోన్నారు. సహచర రెజ్లర్ బజరంగ్ పునియాతో కలిసి రాజకీయాల్లో అరంగేట్రం చేయనున్నారు. కాంగ్రెస్ పార్టీ తీర్థాన్ని పుచ్చుకోనున్నారు. ఇటీవలే ముగిసిన పారిస్ ఒలింపిక్స్‌లో మహిళల 50 కేజీల రెజ్లింగ్ విభాగంలో వినేష్ ఫొగట్ ఫైనల్స్ వరకు దూసుకెళ్లిన విషయం తెలిసిందే. తుదిపోరులో అమెరికాకు చెందిన రెజ్లర్ సారా హిండెబ్రాండ్‌ను ఢీ కొట్టాల్సి ఉండగా.. బౌట్ ఆరంభానికి కొన్ని గంటల ముందు డిస్ క్వాలిఫై అయ్యారు. 100 గ్రాముల అధిక బరువు కారణంగా ఫొగట్ అనర్హత వేటుకు గురయ్యారు. ఫలితంగా ఒక్క పతకం కూడా దక్కించుకోలేకపోయారు. ఈ పరిస్థితుల మధ్య ఇక రాజకీయాల్లోకి అడుగు పెట్టబోతోండటం సంచలనం రేపుతోంది. బజరంగ్ పునియాతో కలిసి కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో రెండు రోజుల కిందటే దేశ రాజధానిలో సమావేశం అయ్యారు. అనంతరం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ కేసీ వేణుగోపాల్‌తోనూ భేటీ అయ్యారు. కొద్దిసేపటి కిందటే ఆమె రైల్వేలో ఉద్యోగానికి రాజీనామా చేశారు. నార్తర్న్ రైల్వేలో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ / స్పోర్ట్ లెవెల్ 7 గా రైల్వేలో పని చేస్తోన్నారు. రాజకీయాల్లో అడుగు పెట్టబోతోన్నందున రైల్వే ఓఎస్డీ ఉద్యోగానికి ఆమె రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను నార్తర్న్ రైల్వే జనరల్ మేనేజర్‌కు పంపించారు. ఆ వెంటనే వినేష్ ఫొగట్, బజరంగ్ పునియా.. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధినేత మల్లికార్జున్ ఖర్గేతో ఆయన నివాసంలో భేటీ అయ్యారు. మర్యాదపూరకంగా కలుసుకున్నారు. రాజకీయ అరంగేట్రంపై తన అభిప్రాయాలను తెలియజేశారు. కాంగ్రెస్‌లో చేరాలనే ఆకాంక్షను బయటపెట్టారు. త్వరలో హర్యానాలో జరిగే ఎన్నికల బహిరంగ సభ సందర్భంగా వారిద్దరూ కూడా కాంగ్రెస్ కండువా కప్పుకొంటారని తెలుస్తోంది. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చీఫ్ సోనియా గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే సమక్షంలో పార్టీలో చేరొచ్చు. త్వరలో జరగబోయే హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో వినేష్ ఫొగట్, బజరంగ్ పునియా పోటీ చేయడం లాంఛనప్రాయమే. వారిద్దరి కోసం మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు- చరీ? దాద్రి, బద్లి, ఝులానా పేర్లను పరిశీలిస్తోన్నారు. సామాజిక వర్గాల వారీగా వినేష్ ఫొగట్, బజరంగ్ పునియాకు బలమైన ఓటుబ్యాంక్ ఉండటమే దీనికి కారణం.

## రేవంత్ రెడ్డి కొంపముంచిన హైడ్రా.. ఇక కాపాడడం కష్టమే

మొదటి పేజి తరువాయి

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పలు వివాదాస్పద నిర్ణయాలు తీసుకుంటూ... ప్రజలకు దూరమవుతోంది. ఎన్నికల కంటే ముందు ఆరు గ్యారంటీలు ప్రకటించి... కేవలం ఉచిత బస్సు... మాత్రమే అమలు చేస్తోంది కాంగ్రెస్ సర్కార్. అది కూడా అరకోరా బస్సులతో నడుపుతోందని గులాబీ పార్టీ ఆరోపణలు చేయడం జరుగుతుంది. అయితే... ఇలాంటి నేపథ్యంలోనే... రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో వివాదంలో చిక్కుకుంది. హైదరాబాద్ లో అక్రమ కట్టడాలను కూల్చివేసేందుకు హైడ్రా ను రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకువచ్చిన సంగతి మనందరికీ తెలిసిందే. ఈ హైడ్రా సంస్థ బాధ్యతలను మొత్తం రంగనాథ్ కు అప్పగించారు. దీంతో చార్జ్ తీసుకున్న రంగనాథ్... అక్కినేని నాగార్జున ఎన్ కన్వెన్షన్ నుంచి... పేద ప్రజల ఇండ్ల వరకు అందరివి... ధ్వంసం చేస్తున్నారు. నోటీసులు ఇచ్చి... చెరువులపై అలాగే నాళాలపై అక్రమంగా కట్టిన కట్టడాలను ధ్వంసం చేస్తున్నారు. అయితే 1975 ఆ సంవత్సరకాలం... హైదరాబాద్ పరిమాణం బట్టి... ఈ కూల్చివేతలు జరగడం వివాదంగా మారింది. దీంతో.. కొంతమంది అమాయక ప్రజల ఇండ్లు కూడా ధ్వంసం అవుతున్నాయి. అంతేకాదు రేవంత్ రెడ్డి సర్కార్ కు మరో ఊహించని ఎదురుదెబ్బ ఈ హైడ్రా ద్వారా ఎదురయింది. హైడ్రాధికారులు రంగంలోకి దిగిన ఈ నెల రోజుల్లో... హైదరాబాద్ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా దివాలా తీసింది అంట. రిజిస్ట్రేషన్లు కూడా ఎవరు చేయించుకోవడం లేదట. దీంతో రేవంత్ రెడ్డి ఖజానా ఖాళీ అయినట్లు సమాచారం. జూలై తో పోలిస్తే ఆగస్టులో... రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నష్టమే జరిగినట్లు సమాచారం. హైదరాబాదులో ఇండ్లు అలాగే స్థలాలు కొనుగోలు చేయాలంటే భయపడుతున్నారట జనాలు. అందుకే ఈ పరిస్థితి నెలకొంది అని సమాచారం.

## తిరుమల శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్.. అన్ని టీటీడీ ఆలయాల్లో తిరుమల లడ్డూల విక్రయం

మొదటి పేజి తరువాయి

అమరావతి,: తిరుమల శ్రీవారి ప్రసాదం అంటే భక్తులందరికీ ఎంతో ఇష్టం. అత్యంత రుచికరంగా ఉండే శ్రీవారి లడ్డూలను భక్తులు ఎంతో ఇష్టపడతారు. అయితే, భక్తుల ఇష్టాన్ని సొమ్ము చేసుకునేందుకు దళారులు అడ్డదారులు తొక్కుతున్నారు. దళారులకు అడ్డుకట్ట వేసేందుకు భక్తులకు లడ్డూలను అందుబాటులోకి తెచ్చేందుకు టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. టీటీడీ ఆలయాల్లో లడ్డూలు విక్రయించాలని నిర్ణయించింది. హైదరాబాద్ లోని హిమాయత్ నగర్, జూబ్లీహిల్స్ లో ఉండే వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో రూ. 50కి లడ్డూ ప్రసాదం అందుబాటులో ఉంటుంది. ప్రతి ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రసాదాన్ని విక్రయిస్తారు. ఇప్పటి వరకు కేవలం శని, ఆదివారాల్లో మాత్రమే లడ్డూలు విక్రయించేవారు. ఇక నుంచి ప్రతిరోజు లడ్డూలు భక్తులకు అందుబాటులో ఉంటాయి. టీటీడీ ఆలయాలతో పాటు సమాచార కేంద్రాల్లో కూడా లడ్డూ విక్రయాలు ప్రారంభమయ్యాయి. తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయం, కోదండరామస్వామి ఆలయం, శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం, ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయం, దేవుని కడప, విజయవాడ, పిఠాపురం, రాజమండ్రి, విశాఖపట్నం, రంపచోడవడం, అమరావతి, హైదరాబాద్ లోని హిమాయత్ నగర్, జూబ్లీహిల్స్, చెన్నైలోని శ్రీవారి ఆలయాల్లో లడ్డూలను విక్రయిస్తున్నారు.

## జైనూర్ ఆదివాసి బాధితురాలిని పరామర్శించిన బీఆర్ఎస్ నేతలు

మొదటి పేజి తరువాయి

**హైదరాబాద్, :** కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలానికి చెందిన ఆదివాసి మహిళను బీఆర్ఎస్ నేతలు హరీశ్ రావు, సునీతా లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. ఆదివాసి మహిళపై షేక్ మగ్దూం అనే ఆటో డ్రైవర్ లైంగిక దాడికి యత్నించిన ఘటనపై సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఈరోజు బాధితురాలిని, ఆమె కొడుకును బీఆర్ఎస్ నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోజు ఏం జరిగిందో ఆమె తనయుడు వివరించాడు. తన తల్లి రాఖీ కట్టేందుకు ఆటోలో వెళుతుంటే అటవీ ప్రాంతానికి తీసుకువెళ్లి నిందితుడు దాడి చేసినట్లు చెప్పాడు. తన తల్లి ప్రతిఘటించిందని, దీంతో గాయాలు అయినట్లు చెప్పాడు. జైనూర్ ఘటన అత్యంత దారుణమని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఇటీవల ఇలాంటి ఘటనలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 1,900 అత్యాచార కేసులు నమోదయ్యాయని మండిపడ్డారు. తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు అసెంబ్లీలో మాట్లాడితే ప్రభుత్వం నుంచి స్పందన కరవైందన్నారు. హైదరాబాద్‌లో ఒకప్పుడు మతకలహాలు జరిగేవని, కానీ కేసీఆర్ పాలనలో శాంతిభద్రతలు కనిపించాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తిరిగి పరిస్థితి ఆందోళనకరంగా మారుతోందన్నారు. దేశంలోనే క్రైమ్ రేట్ మన వద్దే తక్కువ అని ఎన్నో సంస్థలు వెల్లడించాయని, కానీ ఇప్పుడు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాంగ్రెస్ దెబ్బతీస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో తుపాకులు రాజ్యమేలుతున్నాయన్నారు. కొత్త డీజీపీ వచ్చాక రాష్ట్రంలో మతకల్లోహాలు పెరుగుతున్నాయని విమర్శించారు. ఇప్పుడు డయల్ 100 కూడా పని చేయడం లేదన్నారు. జైనూర్ ఘటనపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. గిరిజన మహిళపై అత్యాచారయత్నం జరిగితే పరామర్శించడానికి సీఎంకు సమయం చిక్కడం లేదా? అని ప్రశ్నించారు. ఆమెకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. జైనూర్ బాధితురాలి ఒళ్ళంతా గాయాలు కనిపిస్తున్నాయని సునీతా లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకోవడం లేదని ఆరోపించారు. గత ఎనిమిది నెలల్లో మహిళలపై అరాచకాలు పెరిగాయని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. అసలు హైదరాబాద్ నగరంలోనే మహిళలకు భద్రత, భరోసా లేవన్నారు. బయటకు వెళ్లిన మహిళలు, అమ్మాయిలు ఇంటికి ఎలా వస్తారనే భయం కుటుంబ సభ్యుల్లో నెలకొందన్నారు.

## కేసీఆర్ నవగ్రహ మహాయాగం టార్గెట్ ఫిక్స్..!!

మొదటి పేజి తరువాయి

ఎన్నికల్లో ఓటమి తరువాత ఎక్కుడా ఫాం హౌస్ కు కేసీఆర్ పరిమితం అవుతున్నారు. ఇక, ఈ నెల 11వ తేదీన పార్టీ నేతలతో సమావేశం ఏర్పాటు చేసారు. కీలక దిశా నిర్దేశం కు సిద్దం అవుతున్నారు. తెలంగాణలో రాజకీయంగా తిరిగి యాక్టివ్ కావాలని కేసీఆర్ భావిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవటం..కవిత అరెస్ట్..పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు దక్కకపోవటంతో కొంత కాలంగా మౌనంగా ఉంటున్నారు. కవిత కొద్ది రోజుల క్రితమే ఢిల్లీ లిక్కర్ స్కాం లో బెయిల్ పైన బయటకు వచ్చారు. తెలంగాణలో రాజకీయంగా తిరిగి ప్రజల్లోకి వెళ్లాలని...ప్రతిపక్ష పాత్ర సమర్ధవంతంగా పోషిద్దామంటూ పార్టీ నేతలకు కేసీఆర్ తాజా సూచించారు. ఇందు కోసం కార్యాచరణ డిసైడ్ చేసేందుకు ఈ నెల 11న పార్టీ నేతలతో సమావేశం ఏర్పాటు చేసారు. అందులో భాగంగా సెంటిమెంట్ బలంగా నమ్మే కేసీఆర్ ఈ యాగం ప్రారంభించినట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ యాగం కొనసాగుతోంది. రైతురుణమాఫీ ప్రధాన అంశంగా ప్రజల్లోకి వెళ్లేలా కేసీఆర్ జిల్లా పర్యటనల పైన కసరత్తు జరుగుతోంది. అదే విధంగా ప్రతీ జిల్లాలోనూ ఆందోళన కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం పైన ఒత్తిడి తేవాలని భావిస్తున్నారు. ఈ మొత్తం కార్యక్రమాల పైన పార్టీ నేతలు కసరత్తు కొనసాగిస్తున్నారు. కేసీఆర్ ఈ నెల 18వ తేదీ నుంచి జిల్లా పర్యటనలు ఉండనున్నట్లు సమాచారం.

## జగన్ కు పాస్ పోర్ట్ కష్టాలు...లండన్ పర్యటన వాయిదా

మొదటి పేజి తరువాయి

జగన్ ముఖ్యమంత్రి పదవిని కోల్పోవడంతో ఆయన డిప్లొమేటిక్ పాస్ పోర్ట్ రద్దయింది. దీంతో ఆయన జనరల్ పాస్ పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో జగన్ కు ఐదేళ్ల జనరల్ పాస్ పోర్ట్ ఇవ్వాలని హైదరాబాద్ లోని సీబీఐ కోర్టు ఆదేశించింది. అయితే, విజయవాడలోని ప్రజాప్రతినిధుల కోర్టు మాత్రం పాస్ పోర్ట్ కాలపరిమితిని ఏడాదికి పరిమితం చేసింది. మరోవైపు ఎన్‌ఓసీ తెచ్చుకోవాలంటూ జగన్ కు పాస్ పోర్ట్ కార్యాలయం లేఖ రాసింది. ఈ నేపథ్యంలో జగన్ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. వాదనల సందర్భంగా జగన్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ... లండన్ పర్యటనకు జగన్ కు సీబీఐ కోర్టు పర్మిషన్ ఇచ్చిందని చెప్పారు. మరోవైపు పాస్ పోర్ట్ కార్యాలయం న్యాయవాది వాదనలు వినిపిస్తూ... జగన్ పై ప్రజా ప్రతినిధుల కోర్టులో కేసు పెండింగ్ లో ఉందని తెలిపారు. కోర్టు నుంచి ఎన్‌ఓసీ తీసుకురావాలని జగన్ కు పాస్ పోర్టు కార్యాలయం లేఖ కూడా రాసిందని చెప్పారు. దీంతో, పాస్ పోర్టు కోసం జగన్ కు ఎన్‌ఓసీని ఇప్పించాలని కోర్టును జగన్ తరపు న్యాయవాది కోరారు. ఈ క్రమంలో తదుపరి విచారణను ఏపీ హైకోర్టు సోమవారానికి వాయిదా వేసింది. పాస్ పోర్టు ఇబ్బందుల నేపథ్యంలో జగన్ లండన్ పర్యటన వాయిదా పడింది.

## అభివృద్ధి, శాంతిభద్రతలకు భరోసా.. బీజేపీ జమ్మూకశ్మీర్ మేనిఫెస్టో విడుదల

మొదటి పేజి తరువాయి




జమ్మూ: జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసింది. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు జమ్మూలో ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. అభివృద్ధి, భద్రత, ఆర్థిక వృద్ధి తమ ప్రాధాన్యతాంశాలని మేనిఫెస్టోలో బీజేపీ స్పష్టం చేసింది. జమ్మూకశ్మీర్‌లో సుస్థిరత, ప్రగతికి బీజేపీ కట్టుబడి ఉంటుందని తెలిపింది. జమ్మూకశ్మీర్ విషయంలో బీజేపీ చిరకాలంగా అనుసరిస్తున్న విధానాన్ని మేనిఫెస్టో విడుదల సందర్భంగా అమిత్‌షా ప్రస్తావిస్తూ, బీజేపీకి ఈ ప్రాంతంలో చారిత్రక అనుబంధం ఉందన్నారు. పండిట్ ప్రేమ్ నాథ్ డోగ్రా, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వంటి ప్రముఖులు చేసిన కృషిని గుర్తుచేశారు. "స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జమ్మూకశ్మీర్ అంశం మా పార్టీకి కీలకంగా ఉంది. ఈ ప్రాంతాన్ని ఇండియాతో కలిపి ఉంచేందుకు మేము నిరంతరం ప్రయత్నాలు సాగిస్తూనే ఉన్నాం. కశ్మీర్ భారత అంతర్భాగం. ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగంగానే కొనసాగుతుంది. కశ్మీర్ అభివృద్ధి భారత్ అభివృద్ధిలో భాగంగా ఉంటుంది. ఇందుకు బీజేపీ కృతనిశ్చయంతో ఉంది" అని చెప్పారు.

370 అధికరణ రద్దు చారిత్రక నిర్ణయం

జమ్మూకశ్మీర్‌ను స్వయం ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను రద్దు చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న సాహసోపేత నిర్ణయాన్ని అమిత్‌షా ప్రశంసించారు. తద్వారా జమ్మూకశ్మీర్‌లో శాంతి, ప్రగతి, సామాజిక న్యాయం సుసాధ్యమైందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సైలెంట్‌గా నేషనల్ కాన్ఫరెన్స్ ఎజెండాను సమర్థించిందని విమర్శించారు. మౌనం వల్ల లాభం లేదని, నేషనల్ కాన్ఫరెన్స్ ఎజెండాను అంగీకరిస్తున్నా లేదా అనేది రాహుల్ గాంధీ దేశ ప్రజలు, జమ్మూకశ్మీర్ ప్రజల ముందు వివరణ ఇవ్వాలన్నారు. 370వ అధికరణ అనేది గత చరిత్ర అని, ఎట్టి పరిస్థితుల్లోనూ పునరుద్ధరణ జరగదని చెప్పారు. ఆర్టికల్ 370 కారణంగానే జమ్మూకశ్మీర్ యువకులు హింస వైపు మళ్లారని గుర్తుచేశారు.

మేనిఫెస్టోలో కీలకాంశాలు..

కుటుంబ పెద్ద అయిన మహిళలకు ఏటా రూ.18,000 ఇచ్చేందుకు 'మా సమ్మాన్ యోజన' అనే పథకం తీసుకువస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. ఉజ్వల స్కీమ్ కింద ఏటా రెండు సిలెండర్లు ఉచితంగా ఇస్తామని తెలిపింది. 'ప్రగత శిక్షా యోజన' కింద కాలేజీ విద్యార్థులకు ట్రావెల్ అలవెన్స్‌గా ఏటా రూ.3,000 ఇస్తామని హామీ ఇచ్చింది. 'పండిట్ ప్రేమ్ నాథ్ డోగ్రా రోజ్‌గార్ యోజన' కింద జమ్మూకశ్మీర్‌లో 5 లక్షల ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రకటించింది. మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులకు ట్యాబ్‌లు, ల్యాప్‌టాప్‌లు ఇస్తామన వాగ్దానం చేసింది.

## బుడమేరుకు మూడు చోట్ల గండ్లు

మొదటి పేజి తరువాయి

అమరావతి,: విజయవాడ వరదలకు ప్రధాన కారణంగా నిలిచిన బుడమేరుకు మూడు చోట్ల గండ్లు పడిన సంగతి తెలిసిందే. మంత్రి నిమ్మల రామానాయుడు రాత్రింబవళ్లు తేడా లేకుండా బుడమేరు కట్టపై మకాం వేసి, గండ్లు పూడ్చే పనులను పర్యవేక్షిస్తున్నారు. జోరున వాన కురుస్తున్నా ఆయన కట్ట మీద నుంచి పక్కకి రాకుండా, సిబ్బందితో పనులు చేయిస్తున్నారు. నిమ్మల బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న, రాత్రి భోజనాలన్నీ బుడమేరు కట్టపైనే చేస్తున్నారు. ఇప్పటికే నిమ్మల ఆధ్వర్యంలో రెండు గండ్లు విజయవంతంగా పూడ్చారు. ఇక, మూడో గండి కాస్త పెద్దది కావడంతో, దీన్ని పూడ్చేందుకు కేంద్రం సాయంతో ఆర్మీ సిబ్బందిని పిలిపించారు. నిన్న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఏపీ సీఎం చంద్రబాబు ఈ మేరకు వెల్లడించారు. ఈ నేపథ్యంలో, భారత సైన్యానికి చెందిన మద్రాస్ రెజిమెంట్ నుంచి 120 మంది ప్రత్యేక సిబ్బంది బుడమేరు గండి పూడ్చేందుకు వచ్చారు. కాసేపట్లో ఆర్మీ సిబ్బంది బుడమేరు గండి పూడ్చే పనులు ప్రారంభించనున్నారు. దీనిపై ఆర్మీ అధికారులు స్పందిస్తూ... ఇనుపరాడ్లతో వంతెన ఏర్పాటు చేసి, దాన్ని రాళ్లతో నింపుతామని, గండి పూడ్చడంలో ఈ విధానాన్ని అనుసరిస్తామని వివరించారు. కాగా, బుడమేరు గండి ప్రాంతానికి ఆర్మీ పరికరాలతో కూడిన వాహనాలు చేరుకుంటున్నాయి.

## ఏపీలో వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పర్యటన

మొదటి పేజి తరువాయి

కృష్ణా జిల్లా కేసరపల్లిలో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. నష్టపోయిన పంటల వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, తాను స్వయంగా రైతు కుటుంబం నుంచి వచ్చానని, రైతులు ఎలా కష్టపడతారో తనకు తెలుసని వెల్లడించారు. ఇక్కడ వారం రోజులుగా పంటలు నీటిలోనే ఉన్నాయని తెలిపారు. వరి, మొక్కజొన్న, అరటి, కంద వంటి పంటలు దెబ్బతిన్నట్టు గుర్తించానని వివరించారు. నాలుగైదు రోజుల్లో వరి పంట చేతికొచ్చేదని, కానీ రోజుల తరబడి పొలాల్లో నీరు నిలవడంతో పంట కుళ్లిపోయిందని అన్నారు. ఈ వరదలు కౌలు రౌతులకు మరింత నష్టాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. పంట నష్టం వచ్చినా కౌలు రౌతులు కౌలు చెల్లించాలని, రైతులు ఎంత ఇబ్బంది పడుతున్నారో ఇవాళ స్వయంగా చూశానని శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని, కేంద్రం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో జరిగిన పంట నష్టం వివరాలను కేంద్రానికి తెలియజేస్తానని, తద్వారా రైతులకు సాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. రైతులు మళ్లీ పంటలు వేసుకునేందుకు విత్తనాలు, ఎరువులు కూడా ఇస్తామని తెలిపారు.

## ఖమ్మంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ఏరియల్ సర్వే... రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కితాబు

మొదటి పేజి తరువాయి

ఓ రైతు తనకు జరిగిన నష్టాన్ని వివరిస్తుండగా... కేంద్రమంత్రి కుర్చీలో నుంచి లేచి నిలబడి ఆ రైతును వేదిక పైకి పిలిచి ఓదార్చారు. తాను కూడా రైతునేనని, తనకు రైతుల కష్టాలు తెలుసునని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. వంద ఏళ్లలో ఎన్నడూ లేనివిధంగా వరదలు వచ్చాయని, దీంతో వరి, మిర్చి వంటి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ఇలాంటి సంక్షోభ సమయంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని గత ప్రభుత్వం కేంద్రం నిధులను దారి మళ్లించిందని ఆరోపించారు. తాను రాజకీయాల కోసం ఇక్కడకు రాలేదని, ప్రజలకు సేవ చేసేందుకు వచ్చానన్నారు.

రాష్ట్ర ప్రభుత్వంపై శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశంసలు

రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నివారణ చర్యల కారణంగా ప్రాణనష్టం చాలా వరకు తగ్గిందని శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. కాగా, రైతులతో మాట్లాడిన అనంతరం బండి సంజయ్‌తో కలిసి హైదరాబాద్ చేరుకున్నారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డితో కలిసి సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. కాగా, తెలుగు రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం రూ.3,300 కోట్ల వరద సాయాన్ని విడుదల

## చంద్రబాబు, రేవంత్ కు పీఎం మోదీ బిగ్ రిలీఫ్

మొదటి పేజి తరువాయి

అదే విధంగా ఏపీ సీఎం చంద్రబాబు సైతం ప్రధాని, కేంద్ర హోం మంత్రి అమిత్ షా తో మాట్లాడారు. ఏపీలో వచ్చిన వరదల గురించి వివరించారు. భారీగా పంటనష్టం జరిగిందని..సామాన్య ప్రజలు భారీగా నష్టపోయారని వివరించారు. కేంద్రం నుంచి ప్రత్యేకంగా టీంలు పంపాలని..తక్షణ సాయం ప్రకటించాలని అభ్యర్ధించారు. చంద్రబాబు అభ్యర్ధనకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పందించారు. హోం శాఖతో పాటుగా డిజాస్టర్ శాఖ అధికారులతో ఒక టీంను ఏపీకి పంపారు. అదే విధంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రెండు రాష్ట్రాలోనూ పర్యటించారు.

రూ 3,300 కోట్ల ఖరారు

కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ముందుగా ఏపీలో పర్యటించి పరిస్థితులను అధ్యయనం చేసారు. భారీగా నష్టం జరిగిందని...కేంద్రం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ రోజు ఉదయం తెలంగాణలో ఏరియల్ సర్వే నిర్వహించారు. సీఎం రేవంత్ తోనూ భేటీ అయ్యారు. ప్రాథమిక నష్టం అంచనాలను రేవంత్ వివరించారు. కేంద్రం రెండు తెలుగు రాష్ట్రాలకు అండగా ఉంటుందని శివరాజ్ సింగ్ చౌహాన్ హామీ ఇచ్చారు. ఇదే సమయంలో కేంద్రం రెండు తెలుగు రాష్ట్రాలకు సాయంగా రూ 3,300 కోట్లను విడుదల చేస్తున్నట్లు రెండు ప్రభుత్వాలకు సమాచారం ఇచ్చింది.

## జగన్ కోసం ఎందాకైనా వెళ్తా అంటున్న మాజీ మంత్రి.. సోషల్ మీడియాలో ప్రశంసలు..



అమరావతి,: వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు మీడియాలో మాట్లాడేందుకు నేతలు పోటీపడేవారు.. తమకు అవకాశం రాలేదంటూ నిష్ఠూరం కూడా ఆడేవారు.. అధికారం కోల్పోయిన వెంటనే.. అందరూ కనుమరు గయ్యారు.. పార్టీ వాయిస్ వినిపించేందుకు కూడా ఎవ్వరూ ముందుకు రావడంలేదు.. ఇలాంటి సమయంలో.. నేనున్నానంటూ ముందుకొచ్చారు మాజీ మంత్రి పేర్నినాని.. కార్యకర్తలకు అండగా ఉండటంతో పాటు.. ప్రత్యర్థులపై నిప్పులు చెరుగుతున్నారు.. మంత్రిగా ఉన్నా.. మాజీగా ఉన్నా.. పేర్ని నాని మాత్రం నిత్యం మీడియాలోనే కనిపించేవారు.. చంద్రబాబు, నారా లోకేష్, పవన్ కల్యాణ్ ఇలా ఎవరినీ వదలిపెట్టకుండా విమర్శించేవారు. పేర్ని నాని సబ్జెక్ట్‌పై అవగాహన పెంచుకుని మరీ నిఖార్సయిన జవాబిచ్చేవారు. తన కుమారుడిని రాజకయాల్లోకి దింపి.. తాను విశ్రాంతి తీసుకుంటానని గతంలో ఆయన ప్రకటించారు.. అయితే పేర్ని కిట్టు గత ఎన్నికల్లో ఓటమి పాలయిన తర్వాత.. నాని మళ్లీ యాక్టివ్ అయ్యారు.. రాజకీయంగా విశ్రాంతి తీసుకుంటానన్న పేర్ని నాని ఎన్నికలలో ఓటమి తర్వాత మాత్రం ఆ ఆలోచనను విరమించుకున్నారని పార్టీలో చర్చ నడుస్తోంది. పార్టీ కేంద్ర కార్యాలయమే కేంద్రంగా ఆయనప్రతి రోజూ అధికార పక్షానికి కౌంటర్ ఇస్తున్నారు.. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతున్నారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కావొస్తుంది.. దీంతో ప్రభుత్వం మీద మాట్లాడేందుకు ఎవ్వరూ ముందుకు రాని సమయంలో నాని మాత్రం.. ఘాటైన విమర్శలు చేస్తూ.. వారికి యముడుగా మారారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.. వైసీపీ క్యాడర్ కూడా పేర్ని నానిని సోషల్ మీడియాలో ప్రశంసలతో ముంచెత్తుతుంది. ఇలాంటి నాయకులు మరింత మంది మీడియా ముందుకు వచ్చివాయిస్ వినిపించాలని కోరుకుంటోంది..

## జిట్టా బాలకృష్ణ కన్నుమూత రేవంత్, కేసీఆర్ దిగ్భ్రాంతి

హైదరాబాద్ : తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్? నేత జిట్టా బాలకృష్ణా రెడ్డి కన్నుమూశారు. అనారోగ్యంతో హైదరాబాద్? యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న ఆయన గత కొద్ది రోజులుగా యశోదా ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారు. వెంటిలేటర్?పై ఉన్న జిట్టా బాలకృష్ణా రెడ్డి ఆరోగ్యం విషమించడంతో శుక్రవారం కన్నుమూశారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. భువనగిరి పట్టణ శివారులోని తన ఫాంహౌస్?లో జిట్టా అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు తెలిసింది. జిట్టా అకాల మరణం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్?, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు తదితరులు సంతాపం తెలిపారు. జిట్టా బాలకృష్ణారెడ్డి అకాల మరణం తనకు దిగ్భ్రాంతి కలిగించిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. బాలకృష్ణారెడ్డి తనకు మిత్రుడని, సన్నిహితుడని చెప్పారు. యువతను ఐక్యం చేసి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారని కొనియాడారు. తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అని పేర్కొన్నారు. అకాల మరణం చెందిన జిట్టా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మరోవైపు, బాలకృష్ణారెడ్డి అకాల మరణం పట్ల ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంతాపం తెలిపారు. జిట్టా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాలకృష్ణారెడ్డి అకాల మరణం బాధాకరమన్నారు.

జిట్టా బాలకృష్ణ మృతి పట్ల కేసీఆర్ సంతాపం

బీఆర్ఎస్ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి పట్ల ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్? సంతాపం తెలిపారు. జిట్టా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెలంగాణ సాధన పోరాటంలో జిట్టా క్రియాశీలకంగా పాల్గొన్నారని కేసీఆర్ తెలిపారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, ఇతర బీఆర్ఎస్ నేతలు జిట్టా మృతికి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన జిట్టా

తెలంగాణ ఉద్యమంలో జిట్టా బాలకృష్ణా రెడ్డి కీలక పాత్ర పోషించారు. భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పలు దఫాలుగా ఎమ్మెల్యే స్థానానికి పోటీ చేసి ఓటమి పాలైనప్పటికీ.. ప్రజల పక్షాన, ప్రజా సమస్యలపై నిత్యం పోరాడారు. జిల్లాలో ఆయనకు పెద్ద సంఖ్యలో అభిమానులు ఉన్నారు. ఢిల్లీ, హైదరాబాద్, భువనగిరిలో తెలంగాణ సంస్కృతినీ, జాతరలను, ఉత్సవాలను నిర్వహించారు. గతంలో మూసీ ప్రక్షాలన కోసం పాదయాత్ర, బునాది గాని కాల్వ కోసం ఆమరణ నిరహార దీక్ష చేశారు. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల్లో స్వంత ఖర్చులతో గ్రామాల్లో వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి ప్రజలకు మరింత దగ్గరయ్యారు.

## తలపండిన కాంగ్రెస్ నాయకులకు షాక్.. పంతం నెగ్గించుకున్న రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, :** కాంగ్రెస్ పుట్టుక నుంచి పార్టీలో ఉన్న సీనియర్ నాయకులకు భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్ కంచుకోట అయిన ఖమ్మం, నల్లగొండ జిల్లాలలో బడా నాయకులుగా చలామణీ అవుతున్న వారి పెత్తనం అధిష్టానం ముందు నడవలేదు. వీర ప్రగల్బాలు పలికే నాయకులను కాదని జూనియర్ నాయకుడికి పీసీసీ అధ్యక్ష పదవి దక్కడంతో సీనియర్లకు భంగపాటు ఎదురైంది. తనకు సన్నిహితంగా ఉంటున్న మహేశ్ కుమార్ గౌడ్‌కు రేవంత్ రెడ్డి పదవి ఇప్పించుకుని అధిష్టానం వద్ద తనకు తిరుగులేదని మరోసారి నిరూపించుకున్నారు. నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్‌కు చెందిన మహేశ్ కుమార్ గౌడ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు. పార్టీకి నిబద్ధత గల వ్యక్తి. ఏ పదవి ఇచ్చిన చేసుకుంటూ వెళ్లే రకం. సౌమ్యుడిగా పేరున్న మహేశ్ కుమార్ అధికారంలోకి వచ్చాక కొంచెం దూకుడుగా వ్యవహరిస్తున్నారు. పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించిన అధిష్టానం గతంలోనే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అవకాశం ఇచ్చింది. పీసీసీ అధ్యక్షుడిగా ఎంపికైన రేవంత్ రెడ్డికి మొదటి నుంచి మహేశ్ కుమార్ గౌడ్ అండగా నిలుస్తున్నారు. రేవంత్ నాయకత్వానికి జై కొట్టారు. శాసన సభ ఎన్నికల్లో.. లోక్‌సభ ఎన్నికల్లో టికెట్ ఆశించినప్పటికీ రేవంత్ సూచన మేరకు పోటీ నుంచి తప్పుకున్నారు. పార్టీ ఏ పదవి ఇచ్చినా చేసుకుంటూ వెళ్తూ అందరితో కలివిడి ఉండే నాయకుడు మహేశ్ కుమార్ గౌడ్. ప్రత్యక్ష ఎన్నికల్లో ఒకసారి పోటీ చేసి విఫలమైన మహేశ్ కుమార్ మొన్న ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా నియమితులయ్యారు. బలమైన నాయకుడు కాకపోయినా కూడా అధిష్టానం మహేశ్ వైపు మొగ్గుచూపింది. ఆ విధంగా రేవంత్ చక్రం తిప్పారు. అటు ప్రభుత్వంలోనూ.. ఇటు పార్టీలోనూ మరోసారి తనకు తిరుగులేదని రేవంత్ నిరూపిస్తున్నాడు.

సీనియర్స్‌కు భంగపాటు

కాంగ్రెస్ పార్టీలో అగ్ర నాయకులు చాలా మంది ఉన్నారు. మహేశ్ కుమార్ కన్నా సీనియర్లు ఎంతో మంది ఉన్నారు. వీ హనుమంత రావు మొదలుకుని మధుయాష్కీ గౌడ్ వరకు ఉన్నారు. దీనికితోడు ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిల్లాల నుంచి పార్టీ బడా లీడర్లు ఉన్నారు. వారి వర్గం బలంగా ఉంది. నల్లగొండలో ఉత్తమ్ కుమార్, జానా రెడ్డి, కోమటి రెడ్డి కుటుంబం, ఖమ్మంలో పొంగులేటి, భట్టి, తుమ్మల ఇలా బడా బడా నాయకులు ఉన్నారు. కానీ వారు అధిష్టానం ముందు మాత్రం తమ బలాన్ని చూపించడంలో విఫలమవుతున్నారు.


మధుయాష్కీకి మొండిచేయి

మధుయాష్కీ గౌడ్‌కు అవకాశం దక్కకపోవడంతో సీనియర్లకు భారీ షాకే తగిలింది. పొంగులేటి, భట్టి వర్గం బలహీనమైంది. పార్టీలోనూ.. అధికారంలోనూ రేవంత్ హవా కొనసాగిస్తున్నారు. తాజాగా మహేశ్ కుమార్ గౌడ్‌కు టీపీసీసీగా పదవి ఇప్పించి అధిష్టానం వద్ద రేవంత్ తన మాటను నెగ్గించుకున్నాడు. సీనియర్లకు ప్రాధాన్యం ఇవ్వకుండా రేవంత్ మాటకు అధిష్టానం ప్రాధాన్యం ఇస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ నియామకం ఉదాహరణగా నిలుస్తోంది.

## తెలంగాణలో మరో రెండు రోజుల పాటు మోస్తరు వర్షాలు..!

హైదరాబాద్ : గత వారం రోజుల నుంచి తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే. భారీ వర్షాలు, వరదలకు రాష్ట్రంలోని ప్రాజెక్టులు నిండు కుండలా మారాయి. మరో రెండు పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ నెల 7, 8వ తేదీల్లో యతేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఇక గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలతో పాటు ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు.

## వైఎస్ జగన్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ



అమరావతి,: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లండన్ వెళ్లడానికి వేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. జగన్ 20 రోజులపాటు కుటుంబంతో కలిసి లండన్ వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చినట్టు కోర్టుకు జగన్ తరఫు న్యాయవాది తెలిపారు. విజయవాడ ప్రజా ప్రతినిధుల కోర్టులో కేసు పెండింగ్ లో ఉందని పాస్ పోర్ట్ కార్యాలయం తెలిపింది. ఎన్వోసీ తీసుకోవాలని జగన్‌కు పాస్ పోర్ట్ కార్యాలయం లేఖ రాసింది. పాస్ పోర్ట్‌కు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చినా ప్రజా ప్రతినిధుల కోర్టు అనేక షరతులను విధించినట్టు కోర్టుకు జగన్ తరఫు న్యాయవాది తెలిపారు. ఇలా చేయటం చట్టవిరుద్ధమని కోర్టులో వాదనలు వినిపించారు. ఎన్వోసీ ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని జగన్ కోరారు. వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది. కాగా, జగన్ 20 రోజులపాటు కుటుంబంతో కలిసి లండన్, యూకే వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని అనుమతి కోరిన విషయం తెలిసిందే. లండన్‌లో కూతురురి చూడటానికి వెళ్లాలని జగన్ అన్నారు. జగన్ ఈ ఏడాదిలో విదేశీ పర్యటనకు అనుమతి కోరడం ఇది రెండోసారి. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు ముగిశాక కూడా 15 రోజులు పాటు జగన్ విదేశాలకు వెళ్లి వచ్చారు.

## రామచంద్రపురం గ్రామంలో ఇళ్ళు కోల్పోయిన వారికీ నిత్యావసర సరుకుల పంపిణీ



బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గత వారం రోజులుగా బంగాళఖతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రామచంద్రపురం గ్రామ పంచాయతీలో భారీ వర్షాలకు ప్రజలు తమ ఇళ్ళు కోల్పోయిన పరిస్థితి ఏర్పడింది. ఇళ్ళు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం



తెలుసుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు మాజీ ఎంపిటిసి లక్ష్మి గణేష్ దంపతులు, మాజీ ఉప సర్పంచ్ తొట్టి కృష్ణ, కరుణ,, మాజీ ఎంపిటిసి మంగీలాల్ తమ గ్రామంలో ఇళ్ళు నష్టపోయినా మూడు కుటుంబాలకు చేయూతనందించి వారికి అవసరం అయినా నిత్యావసర సరుకులను బయ్యారం మండల తహసీల్దార్ బి. విజయ,ఆర్ ఐ నారాయణ,,, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో వారికీ పంపిణీ చేశారు. దీనితో వీరి సేవలను గ్రామ ప్రజలు స్థానికులు కొనియాడారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ మండలంలో తుఫాన్ బాధితులకు రాజకీయ నాయకులు,అధికారులు,యువత ముందుకొచ్చి భారీ వర్షాలకు నష్టపోయిన వారిని అదుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వేల్పుల శ్రీనివాస్, వెంకటపతి ఇతర మండల నాయకులు పాల్గొన్నారు.

## పలు వార్డు లలో దోమల నివారణ కొరకు యాంటీ లార్వా స్ప్రే చేయడాన్ని పరిశీలించిన -మున్సిపల్ కమిషనర్ టీ మోహన్



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): పట్టణంలో మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ శుక్రవారం డ్రై డే



పురస్కరించుకొని 13,25 వార్డులలో దోమల నివారణ కొరకు యాంటీ లార్వా స్ప్రే చేయడాన్ని పరిశీలించారు మరియు కుండీలలో నిల్వ ఉన్న నీటిని తీయించి కుండీలను బోర్ల పెట్టించడం జరిగింది రేగుంట లో ఉన్న నర్సరీని పరిశీలించి మొక్కలు నాటడం జరిగింది కమిషనర్ మాట్లాడుతూ అన్ని వార్డులలో దోమల నివారణ కొరకు యాంటీ లార్వా స్ప్రే చేస్తున్నామని



వార్డులలో ఇండ్ల లోపల బయట ఉన్న వాడని కుండీలలో, టైర్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించి కుండీ లను బోర్లా పెట్టించడం జరుగుతుందని తెలిపినారు ప్రజలు మీ ఇళ్లలో ఉన్న కుండీలలో నీరు నింపి వాడకుండా పెట్టకండి అలా ఉంచితే ఆ నీటిలో ఆంటీ లార్వా తయారై డెంగ్యూ వ్యాధులు రావచ్చును ప్రజలందరూ మీ ఇళ్లలో ఉన్నటువంటి కుండీలలో నిల్వ ఉన్న నీటిని మూడు రోజులకు ఒకసారి తొలగించాలని తెలిపినారు అనివార్డులలో ఫాగింగ్ చేయించబడుతుందని తెలిపినారు వన మహోత్సవంలో భాగంగా రేగుంట లో ఉన్నటువంటి నర్సరీను పరిశీలించి అక్కడ మొక్కలు నాటడం జరిగిందని తెలిపినారు హరితహారం సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ నర్సరీలో ఎప్పటికప్పుడు గడ్డి తొలగించాలని మొక్కలకు ప్రతిరోజు నీరు పట్టవలెనని తెలిపారు సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపినారు సమయపాలన పాటించాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో డి ఈ నాగేశ్వరరావు ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం అశోక్ నరేష్ పాల్గొన్నారు

## అంగన్వాడి వారి పోషిక అభియాన్ వారోత్సవాలు



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి మండలంలోని సులనగర్, గ్రామపంచాయతీలో నిర్వహించిన పోషక అభియాన్ లో భాగంగా పోషణ మాసం కార్యక్రమంలో సిడిపిఓ కేఎం తార ఆధ్వర్యంలో



నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ మాట్లాడుతూ, పోషక అభియాన్ వారోత్స వాలలో బాలా అమృతం పిల్లలకు ఎలా పెట్టాలి ఎన్ని రకాలుగా చేసి తినిపించవచ్చు, కూల్ డ్రింక్స్, జింక్ తో కూడిన తిని పదార్థాలు గర్భవతులు, బాలింతలు,పిల్లలు తినకూడదని మంచి పోషకాలు ఉన్న ఆహారం తినడం ద్వారా తల్లులు, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు కొన్ని ప్రత్యేక వంటకాలు, కూరగాయల స్టాల్స్ ను ఏర్పాటుచేసి తల్లులకు వివరించి వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కేఎం.తార, సూపర్వైజర్ బి నిర్మల, సిసి నాగేశ్వరరావు, సులానగర్ గ్రామ కార్యదర్శి పవిత్ర, అంగన్వాడీ టీచర్స్ మంగతాయారు, రాజేశ్వరి, వజ్జ పద్మ, రేణుక, పద్మ, కమల, వై.పద్మావతి,ఆశా వర్కర్స్ చైతన్య, చంద్రకళ వివో. జ్యోతి, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ ను ఘనంగా సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే, సుదర్శన్ గౌడ్.!!



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడకంచి దర్శన్ గౌడ్ శాలువతో ఘనంగా సన్మానించి అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో నామినేటెడ్ పోస్టుల లొల్లి!!

### ఆశహావుల సంఖ్యఎక్కువ పోస్టులు తక్కువ!! కాంగ్రెస్ కు తలనొప్పిగా నామినేటెడ్ పదవులు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తమకు నామినేటెడ్ పదవులు వస్తాయని రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 300 మంది పేరుపొందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇతర పార్టీల నుంచి చేరిన టిఆర్ఎస్, బిజెపి, టిడిపి పార్టీల వలస నాయకులు పదవుల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ నామినేటెడ్ పోస్టులను






వెంటనే భర్తీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మహబూబ్నగర్ జిల్లాలో ఇటీవల పర్యటించిన సందర్భంగా బహిరంగ సభల్లో ఈ ప్రకటన చేశారు, కానీ ఇప్పటికీ రాష్ట్రంలో నామినేటెడ్ పదవులను భర్తీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ దోబూచులాడుతుందని పలువురు ఆ పార్టీకి చెందిన నాయకులు రగిలిపోతున్నారు, గత పది సంవత్సరాల నుంచి ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోవడం పార్టీని నమ్ముకుని దశాబ్దాల కాలం ఇతర పార్టీలో చేరకుండా నష్టం వచ్చినా కష్టం వచ్చినా పార్టీ కోసం పనిచేసిన అనేకమంది నాయకులు తమకు న్యాయం జరుగుతుందని నమ్మకంతో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలు వర్గాలు అధిపత్యం వెంటాడుతుందని అందువల్లనే ఈ పదవులు భర్తీ చేయకుండా కాలయాపన చేస్తూ అప్పుడు ఇప్పుడు అంటూ త్వరలో అంటూ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆ పార్టీలో పదవుల కోసం ఆశిస్తున్న నాయకులు అంటున్నారు., ఇప్పటికే ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు కాలం గడిచిన పదవులు భర్తీ చేయకపోవడం వల్ల మరో నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వం కాల పరిమితి ముగుస్తుందని ఆ పార్టీ లోని కొంతమంది నాయకులు దిగులు చెందుతున్నారు, గత మార్చి నెలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో 37 కార్పొరేషన్ చైర్మన్ పదవులను భర్తీ చేసి రెండో విడత జాబితాను కూడా వెంటనే పార్టీ చేస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వం ఎందుకు కాలయాపన చేస్తుందని ప్రశ్నలు వస్తున్నాయి, కార్పొరేషన్ చైర్మన్ పదవుల కోసం ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెరుగుతుందని రెండో విడత జాబితాలో వెంటనే కార్పొరేషన్ పదవులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది, రెండో జాబితాలో ముఖ్యంగా రాష్ట్రంలో అధిక జనాభా గల బిసి కులాలలోని ముదిరాజులు, గౌడ కులస్తులు, యాదవులు, పాటు మరికొన్ని కులాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చేందుకు ముఖ్యమంత్రి ముగ్గు చూపుతున్నట్లు తెలుస్తుంది, అంతేకాక తెలంగాణ ఉద్యమ సమయంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అనేక ఇబ్బందులకు గురైన యువకులను కూడా ఈ కార్పొరేషన్ పదవులను కట్టబెట్టెందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తుంది, పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరిని గుర్తించి పదవులు ఇస్తామని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి ఇప్పటికి మాట నిలుపుకోలేదని, ఇతర పార్టీలైన టిఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన అనేకమందికి మొదటి విడత జాబితాలో కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇవ్వడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో అసంతృప్తి నిరుత్సాహం ఏర్పడింది, అంతేకాక కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో మహిళలకు కూడా ప్రాధాన్యత కల్పిస్తూ వాళ్లకు కూడా చైర్మన్ పదవులు ఇవ్వడానికి ప్రభుత్వం సమాలోచనలు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది, మొదటి విడత కార్పొరేషన్ చైర్మన్ పదవుల భర్తీ తర్వాత పార్లమెంట్ ఎన్నికల రావడం ఆ తర్వాత ముఖ్యమంత్రి అమెరికా పర్యటన వెళ్లడం ఆ తర్వాత రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ సంక్షేమ పథకాల అమలు వంటి అభివృద్ధిపై దృష్టి పెట్టడం ఇటీవల రాష్ట్రంలో సునామీ రావడం భారీ వర్షాల మూలంగా ఐదువేల కోట్ల రూపాయల నష్టం జరగడం వల్ల ప్రభుత్వానికి కోలుకోలేని దెబ్బ తగిలింది, ఇప్పటికే రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ చేయలేదని రైతులు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నారు, దీనితోపాటు వానకాలం సీజన్ లో రైతులకు ఇవ్వవలసిన రైతు భరోసా నిధులు కూడా విడుదల చేయకపోవడం ఈ ప్రభుత్వానికి కష్టకాలంగా మారింది, వానకాలం పూర్తి యాసంగి సీజన్ వస్తున్నప్పటికీ రైతు భరోసానిధులను



ప్రభుత్వం రైతులకు ఇవ్వకపోవడం రుణమాఫీలో కూడా గందరగోళ పరిస్థితి ఒంటి అనే అంశాలు ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో కష్టాలను ఎదుర్కొనే పరిస్థితి ఎదురైంది, ప్రభుత్వం తక్షణమే రాష్ట్రంలోని కార్పొరేషన్ చైర్మన్ పదవులను భర్తీ చేయాలని,2 లక్షల రూపాయల పంట రుణమాఫీని సంపూర్ణంగా అందరికీ మాఫీ చేయాలని రైతు భరోసా పథకం కింద నిధులు విడుదల ఆరు గ్యారెంటీలు పథకంలో అమలు కాని పథకాలను వెంటనే అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు,

# కూనంనేని సమక్షంలో 60కుటుంబాలు సీపీఐలో చేరిక

### నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి శక్తివంచల లేకుండా కృషి చేస్తా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ మండలం, గరీబ్ పేట గ్రామపంచాయతి పరిధిలోని వివిధ గ్రామాల నుంచి 60 కుటుంబాలు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో సిపిఐ, అనుబంధ ప్రజా సంఘాల్లో చేరారు. ఈ మేరకు గరీబ్ పేట గ్రామంలో శుక్రవారం జరిగిన పంచాయతి స్థాయి సమావేశం సందర్భంగా వీరికి నాయకులు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజలకు ఏ కష్టంవచ్చినా వారికి అండగా నిలబడుతున్నామని పేర్కొన్నారు. ప్రజల మౌలిక అవసరాలైన త్రాగునీలు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, విద్య, వైద్యం, విద్యుత్ వంటి సౌకర్యాలపై ప్రత్యేక ద్రుష్టి సారించి ఈ సమస్యలను అధిగమించేందు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే వివిధ పథకాల్లో మంజూరి చేయించిన నిధులతో రోడ్లు, డ్రైనేజీల పనులు పూర్తయ్యానని, పెండింగులో ఉన్న




త్వరితగతిన పూర్తిచేస్తామన్నారు. ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు గ్రామస్థాయి నాయకత్వం కృషిచేయాలని త్వద్వారా పార్టీని మరింత విస్తరించాలని సూచించారు. నున్న లక్ష్మయ్య, యెనక భిక్షమయ్య, బత్తుల కొండయ్య, నున్న నగేష్, పద్దం సత్యం, మర్రి లింగయ్య, ఉప్పలయ్య, మర్రి మల్లికార్జున్ నేతృత్వంలో 70 కుటుంబాలు సిపిఐలో చేరినవారిలో వున్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శి భూక్యా దస్రు, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జక్కుల రాములు, కొమారి హన్మంతరావు, భూక్యా శ్రీనివాస్, నాయకులు పిడుగు శ్రీనివాస్, బి రాంబాబు, గణేష్, చారి, రాములు, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీకి వరించిన టిపిసిసి అధ్యక్ష పదవి,!!!

### పిసిసి అధ్యక్షులుగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్!! గాంధీ భవన్ పీఠంపై ( గౌడు) గౌతమ్ న్యూస్ కు స్పందన!!





నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ఎంతో కాలం నుంచి ఎదురుచూస్తున్నా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపిసిసి)నూతన అధ్యక్షునిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ఆదేశాలు జారీ చేశారు, గత కొంతకాలం నుంచి తెలంగాణ పిసిసి అధ్యక్ష పదవి గురించి గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికల్లో అనేక ప్రత్యేక కథనాలు ప్రచురించడం ప్రభుత్వానికి తన విప్పిగలిగే విధంగా బీసీలకు జరుగుతున్న అన్యాయాల పట్ల ఉన్నది ఉన్నట్లు నిర్భయంగా వార్త కథనాలను ప్రచురించిన సందర్భంలో





ముందుగా ఊహించిన విధంగానే అనుకున్నదే జరిగింది, గత సంవత్సరం డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఇప్పటివరకు దాదాపు తొమ్మిది నెలల తర్వాత రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని భర్తీ చేయడం వల్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు ఉత్సాహం ఉరకలెక్కుతుంది, ముఖ్యంగా టిపిసిసి అధ్యక్ష పదవి ఖాళీగా ఉండడం వల్ల కాంగ్రెస్ పార్టీలో ప్రధానంగా ఎంతోమంది ఎదురుచూస్తున్న నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల కేటాయింపు వంటి అంశాలకు మార్గం సుగమము అయ్యింది, గౌడ కులానికి చెందిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రాజకీయ జీవితం 1990లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయిన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేస్తూ 1994 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో డిచ్చుపల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు, నిజాంబాద్ జిల్లాకు చెందిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తిరిగి 2013 నుంచి 2014 వరకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేరు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా పని చేశారు, ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన వెంటనే 2014 అసెంబ్లీ ఎన్నికల్లో నిజాంబాద్ అర్బన్ నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు, ఆ తర్వాత 2021 జూన్ 26న వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులయ్యారు ఇటీవల 2023 డిసెంబర్లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం 2024 జనవరిలో బొమ్మ మహేష్ కుమార్ ఎమ్మెల్సీ పదవిని దక్కించుకున్నారు, ఈ విధంగా అంచలంచలుగా కాంగ్రెస్ పార్టీలో ఎదుగుతూ చివరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా మహేష్ గౌడ్ నియామకం కావడం పట్ల తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు గౌడ కులస్తులు, గౌడ సంక్షేమ సంఘం నాయకులు, బీసీ సంఘాల నాయకులు ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజలు సంబరాలు అంబరాణి అంటే విధంగా టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు,

# అమ్మనాన్న ట్రస్టుకు చిన్నారులకు పై చదువుల కొరకు ఆర్థికసాయం

### తన స్వంత డబ్బులు 16 వేల రూపాయల విరాళం

### అందించిన కాంగ్రెస్ నాయకులు నవీన్ గుప్త..



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** హైదరాబాద్ మహా నగరంలో అనాథ పిల్లలకు ఆశ్రయం కల్పిస్తున్న అమ్మానాన్న ట్రస్టు అనాధ ఆశ్రమానికి శుక్రవారం మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పులిమామిడి నవీన్ గుప్త తనవంతు సహకారంగా తన స్వంత డబ్బులు 16 వేల విరాళాన్ని అందించి,అమ్మానాన్న ట్రస్ట్ లోని అనాథ చిన్నారులకు అండగా నిలిచారు. ఈసందర్భంగా శివంపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులి మామిడి నవీన్ గుప్త మాట్లాడుతూ తన శక్తి మేరకు తనకు తోచిన విదంగా తన సంపాదన కొంత భాగం సేవ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తానని, అందులో భాగంగానే అమ్మనాన్న ట్రస్టుకు ఆర్థిక సహాయం అందించానని నవీన్ గుప్తా అన్నారు . అడిగిన వెంటనే కాదనకుండా తన స్వంత డబ్బులు 16 వేల రూపాయల ఆర్థిక సహకారం అందించిన దాత పులిమామిడి నవీన్ గుప్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అమ్మానాన్న ట్రస్టు నిర్వాహకులు అన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ నాయకులు వారాల గణేష్, వంజరి నాగభూషణం, మాజీ కో ఆప్షన్ మెంబర్ దావుద్, వంజరి గౌరీశంకర్, బాసంపల్లి ప్రభులింగం గౌడ్, ఇసారపు రాజుగౌడ్, ఒర్రె మల్లేష్ యాదవ్, లస్కరి ఆంజనేయులు, మహేష్,అమ్మానాన్న ట్రస్టు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులను పూజిద్దాం

### మట్టి వినాయక విగ్రహాలు పంపిణి

### మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి రణవేణి సుజాత సత్యనారాయణ





మెట్ పల్లి **(గౌతమ్ న్యూస్):** మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి రణవేణి సుజాత సత్యనారాయణ మున్సిపల్ కార్యాలయంలో మట్టి గణపతులను పంపిణీ చేయడం జరిగింది చైర్ పర్సన్ మాట్లాడుతూ పర్యావరణ అనుకూల వినాయకులు అని కూడా పిలువబడే మట్టి గణపతులు సహజమైన మట్టితో తయారు చేయబడినవి, అవి జీవఅధోకరణం చెందుతాయి, విషపూరితం కానివి మరియు నీటిలో కరిగి కాలుష్యాన్న తగ్గిస్తాయి పర్యావరణ అనుకూలత మరియు సాంప్రదాయ పద్ధతులు మరియు సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించడంలో సహాయపడుతుందని తెలిపినారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ముజీబ్ నిజాం అశోక్ పాల్గొన్నారు

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్న గొట్టి ముక్ల లో మట్టి గణపతి ల తయారీ!

### తెలుగు ఉపాధ్యాయులు నారాయణ గౌడ్.!!



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** శివంపేట మండల కేంద్రంలోని చిన్న గొట్టి ముక్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మట్టి గణపతుల నుతయారు చేయించారు .మట్టి గణపతులు వాడడం వలన పర్యావరణం కాలుష్యానికి గురి కాకుండా వుంటుంది అని తెలుగు ఉపాధ్యాయులు నారాయణ్ గౌడ్ తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య - ఆరోగ్యశాఖ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన బేరా సొసైటీ చైర్మన్, లైవ్ రాష్ట్ర అధ్యక్షులు



మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** మానుకోట జిల్లా వైద్య - ఆరోగ్యశాఖ వైద్యాధికారి మురళీధర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీసత్య లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షేపార్డ్ సెక్రెటరీ - బేరా సొసైటీ చైర్మన్ దారవత్ రెడ్డి నాయక్, లంబాడి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ జాదవ్. ఈ సందర్భంగా బేరా సొసైటీ చైర్మన్ ధారావత్ రెడ్డి నాయక్ మాట్లాడుతూ మహబూబాద్ జిల్లా ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా కంటి హాస్పిటల్ నందు ఉచిత ఆపరేషన్లు చేస్తున్నాము. మరియు మహబూబాబాద్ జిల్లాలో ముంపు అయిన గ్రామాలకి ఉచిత కంటి పరీక్షల క్యాంపు, న్యూట్రిషన్ కిడ్స్ ఇవ్వడానికి, జిల్లా వైద్యాధికారి మురళిదర్ ని జిల్లాలో కొన్ని ప్రాంతాలను ఎంచుకొని వారికి ఉచిత సహాయం చేయడానికి ముందుకు వస్తున్నావు కావున మేము కొన్ని గ్రామాలలో క్యాంపు చేస్తాం. ఆ క్యాంపులలో ప్రజలకి సేవ చెయ్యాలని దృక్పథ సంకల్పంతో ముందుకు వెళ్తున్నాము మీ సహాయ సహకారాలు అందిస్తారని ఆశిస్తున్నాను అని అన్నారు. అదేవిధంగా లంబాడి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ శ్రీ సత్య క్లబ్ అఫ్ హైదరాబాద్ వారికి మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని మర్యాదపూర్వగా కలిసిన వారిలో జిల్లా నాయకులు ధారావత్ బాలునాయక్, భూక్య మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ సీనియర్ నేత మోదుంపల్లి దుర్గరాజ్యం కు ఘన నివాళులు అర్పించిన

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కార్మిక ప్రాంతం రామవరంలోని పంజాబ్ గడ్డ నివాసి సిపిఐ సీనియర్ నేత, సింగరేణి రిటైర్డ్ కార్మికుడు మోదుంపల్లి దుర్గ రాజ్యం భౌతిక గాయానికి నివాళులు అర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడాలంటూ ఆనాడు విద్యార్థులు యువజనులు మేధావులు కొనసాగించిన జై తెలంగాణ ఉద్యమం లో కొత్తగూడెం ప్రాంతంలో ఆశీర్వాదంతో కలిసి ఆ ఉద్యమంలో పనిచేసిన వ్యక్తి ఎం దుర్గా రాజం. పోరాటాలకు పురిటి గడ్డయినా నాటి ఖమ్మం జిల్లా కొత్తగూడెం తాలూకా రామవరం పోరాటాల గడ్డ పంజాబ్ గడ్డ కు చెందిన ఎం. దుర్గ రాజం అటు తెలంగాణ ఉద్యమంతో పాటు భారత కమ్యూనిస్టు పార్టీ క్రియాశీల సభ్యుడిగా నాటి కమ్యూనిస్టు యోధులు వంగా రాజేశ్వరరావు. మనుబోతుల కొమరయ్య. ఆళ్ల గురు ప్రసాద్ రావు వేములపల్లి నాగేశ్వరరావు పిండి రతన్ కుమార్ నాయకత్వంలో తన సహచర నాయకులు బరిగెల సాయిలు. ముంజ కనకయ్య. మేకల అంకుస్. మహమ్మద్ జానీ మియా. మన్నెంపెల్లి బాలయోగి. పిండిగా మాణిక్ బాబు. దాట్ల నాగేశ్వరరావు. టోపీ సత్యనారాయణ. గుండా అంకుస్. ఆడపు లక్ష్మీనారాయణ మెరుగు ఐలయ్య, చంటన్న, బందెల నరసయ్య. యూసఫ్ జానీ. పండ్ల కొట్టు రాజారామ్. కందుకూల గురుమూర్తి,లాంటి కమ్యూనిస్టు కార్యకర్తలతో నాడు బూర్జువా పార్టీకి కమ్యూనిస్టు పార్టీకి జరిగిన అనేక రకమైన గొడవల్లో జైలు జీవితం అనుభవించిన వ్యక్తి ఎం. దుర్గరాజం. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ క్రియాశీల సభ్యుడిగా పంజాబ్ గడ్డలో అనేక రకమైన ఆటుపోట్లను తట్టుకొని సింగరేణిలో గని కార్మికుల నుండి సీనియర్ ఓవర్ మాన్ గా విధులు నిర్వహిస్తూ తన వయోభారంతో ఇంటి వద్దనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటూ సమయంలో తుది శ్వాస విడిచారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సలిగంటి శ్రీనివాస్ , సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బరిగెల సంపూర్ణ, వంగ వెంకట్, కంచర్ల జములయ్య, రామవరం బ్రాంచ్ కార్యదర్శి పెయ్యాల రంగారావు,పాటి మోహన్రావు,బరిగెల భూపేష్, టోపీ సత్య నారాయణ,మాటేటిగోపాల్,ఎనగందులనర్సింగరావు, టి.వెంకట్రావు, మాతంగి లింగయ్య దొమ్మేటి నాగేశ్వరరావు, అన్యం లక్ష్మీనారాయణ , మొహమ్మద్ ముస్తఫా మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కొయ్యడ వెంకటేశ్వర్లు, సామర్ల సమ్మయ్య, కూరగాయల శ్రీనివాస్, బొంకూరి పోశం, సావటి స్వామి,కొత్తూరు మదనయ్య, రామంచి శ్రీనివాస్, చాట్ల హనుమంతు, మన్నెంపెల్లి మోహన్,ఆవునూరి సంజీవరావు, ఐ.శంకర్,బరిగెల స్వామి, బరిగెల ప్రవీణ్, తిప్పారపు ఎల్లయ్య,వాకపల్లి హరినాథ్, సూధనాల రమేష్, ముంజ శశికాంత్, ఉట్లా కోటి, దుర్గ రాజ్యం కుటుంబ సభ్యులు అమృత భాయ్, పెద్ద కూతురు శ్యామల, సరిత, సురేష్, కోడలు లలిత అల్లుళ్ళు, తదితరులు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు

# భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## ఏఐకేఎంఎస్ డిమాండ్




మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, నష్టపోయిన పంటలకు ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, పంటల భీమా పథకాన్ని తక్షణమే అమలు చేసి నష్టపరిహారం అందించాలి, తెగిపోయిన కుంటలు చెరువులు, చెక్ డాం లను వెంటనే మరమ్మతులు చేపట్టాలి, నీటి కోతకు గురైన ఇసుక మేటలు పెట్టిన గోతులు పడిన పంట పొలాల చదును కోసం లక్ష రూపాయల చొప్పున సహాయంగా అందించాలని, మరణించిన వారికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, తదితర డిమాండ్లతో అఖిలభారత రైతు కూలీ సంఘం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కేసముద్రం మండల తహసిల్దార్ కి పైన పేరుకొన్న డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలావత్ లింగన్న, అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు బట్టు వెంకన్న లు మాట్లాడుతూ గత ఐదు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల వల్ల జిల్లా వ్యాప్తంగా అనేక కుంటలు చెరువులు తెగిపోవడంతో భారీ వరదలతో పంట పొలాలు తో పాటు ఇండ్లు నీట మునిగి భారీ నష్టం సంభవించింది భారీ వర్షం వలన వరి మొక్కజొన్న పత్తి మిర్చి పంటలు దెబ్బతిన్నాయి. ఎంతో ఆశతో ఉన్న రైతుకు కన్నీళ్లు మిగిల్చాయి వారిని ప్రభుత్వము తక్షణమే ఆదుకోవాలని సమగ్ర సర్వే నిర్వహించి నష్ట పరిహారము వెంటనే చెల్లించాలని ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్ల కింద వెంటనే ఇండ్లు కట్టించి ఇవ్వాలనివారు తెగిన కుంటల చెరువులను వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు సామ పాపయ్య, అఖిలభారత రైతుకూలీ సంఘం మండల నాయకులు అన్నారపు హనుమంతు, బబ్బురి వెంకన్న, వీరబోయిన యాదగిరి, కోలకొండ వెంకన్న, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పర్యటించిన

### తరుణ్ కత్తుల, డైరెక్టర్, మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : సింగరేణి కొత్తగూడెం ఏరియాలో తరుణ్ కత్తుల, డైరెక్టర్, మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్, పర్యటించారు. వారు ముందుగా జిఎం కార్యాలయంకు సందర్శించారు. వారిని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్, ఎం. షాలేం రాజు పుష్పగుచ్ఛంతో స్వాగతించారు. తదనంతరం వారు జిఎం కార్యాలయము నందు పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహ ప్రతిమల పంపిణీ కార్యక్రమములో పాల్గొనారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ ఈ కార్యక్రమములో తరుణ్ కత్తుల పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. అలాగే ముందుగా ఉద్యోగులందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ పర్యావరణము పరిరక్షించుకోవాలని అందులో భాగంగా ఈ మట్టి ప్రతిమలను ఉద్యోగులకు అందజేయడం జరుగుతుందని కావున ఉద్యోగులు గమనించి మట్టి వినాయక విగ్రహ ప్రతిమలకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకుని వినాయక చవితి పండుగను జరుపుకోవాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు మరియు తరుణ్ కత్తుల తెలియజేయడం జరిగినది. అనంతరం వారు కొత్తగూడెం ఏరియాలోని జీకే ఓసి మరియు వికే.7మైన్స్ లో రెమిడీయేషన్ ప్లాన్ అండ్ నేచురల్ కమ్యూనిటీ రిసోర్స్ అగ్మెంటేషన్ ప్లాన్ (RP& NCRAP) లో భాగంగా ఏర్పాటుచేసిన జీకేఓసి లోని విండ్ బారియర్, ఎకో పార్క్, రాంపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, సోలార్ ల్యాంప్స్, డ్రైన్స్ - రోడ్స్, పెనగడప గ్రామంలోని (పార్క్, (రైన్ వాటర్ హార్వెస్టింగ్) స్ట్రక్చర్స్ - రోడ్), ములుగు గూడెం (చెక్ డ్యామ్), ప్రగతివనం (వాకింగ్ ట్రాక్, సైక్లింగ్ ట్రాక్), రామవరం లోని జిమ్, పార్క్ లోని RO ప్లాంట్ సందర్శించారు. మరియు సర్టిఫైడ్ కాంప్లెయన్స్ రిపోర్ట్ లో భాగంగా జీకే ఓసి వ్యూ పాయింట్, రాక్ టోవాల్స్, గార్లండ్ డ్రెయిన్స్, సెటిలింగ్ పాండ్స్, ETP, STP లను సందర్శించారు మరియు పివికే.5ఇంక్లైన్ మైన్ లోని షాఫ్ట్, CAAQMS మరియు వీకే.7ఇంక్లైన్ మైన్ ను సందర్శించి సంబంధిత అధికారులతో చర్చించి RP&NCRAP పనుల పనితీరుపై సంతృప్తిని వ్యక్తపరిచారు. అనంతరం రామవరం చౌరస్తా లోని పార్క్ నందు ప్లాంటేషన్ కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం గారితో పాటు ఎన్వి రాన్మెంట్ జిఎం ఎ మనోహర్, కొత్తగూడెం ఏరియా ఎఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జే.గట్టయ్య, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఎ. ఉపేందర్ బాబు, ఎస్ ఓ టు జి ఎం జివి కోటి రెడ్డి, కొత్తగూడెం ఏరియా లోని అధికారులు వి. దుర్గా ప్రసాద్, సిహెచ్. రామకృష్ణ, కే. హన సుమలత, బి. రవీందర్, ఎం. వెంకటేశ్వర్లు, ఎన్. యోహన్, తోట సత్యానారాయణ, కార్పొరేట్ నుండి రవి కిరణ్, సిహెచ్.శ్రీనివాస్, మధుకర్, రామచంద్ర మురళీ, మదన్ మోహన్, ఎం. మురళీ, జి. సంఘమిత్ర, కే. శేషశ్రీ, శ్యాం ప్రసాద్, ఇతర అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# చివరి రోజు భారీగా గణనాథుల ధరల పెంపు!!

### పండ్లు ,పూలు, పూజా సామాగ్రి ధరలకు రెక్కలు!!

### వనపర్తి లో గణనాథులకు భలే డిమాండ్!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్):** ఈనెల 7న దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా వినాయక చవితి సందర్భంగా గణనాథుల విగ్రహాలకు చివరి రోజు భలే డిమాండ్ పెరిగింది, ఒక



రోజు సమయం ఉండడంతో వినాయకుడు విగ్రహాలను కొనుగోలు చేయుటకు వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు వివిధ గ్రామాల నుంచి వనపర్తి జిల్లా కేంద్రంలోని వివిధ షాపులలో భారీ మొత్తంలో డబ్బులు ఖర్చుపెట్టి వినాయకులను కొనుగోలు చేస్తున్నారు, వనపర్తి జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో గల భారత్ స్టీల్ సెంటర్ దగ్గర ప్రోపరేటర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ రకాల భక్తులను ప్రజలను ఆకట్టుకునే విధంగా వినాయక విగ్రహాలను విక్రయిస్తున్నారు ,ధరలకు ఇక్కడ వినాయకుని విగ్రహాలను విక్రయిస్తున్నట్లు భారత్ స్టీల్ సెంటర్ ప్రొప్రైటర్ పవన్ కుమార్



తెలిపారు, వనపర్తి లో ఎన్నో వందల షాపులు ఉన్నప్పటికీ తన దగ్గర అతి తక్కువ ధరలకు నాణ్యమైన నమ్మకమైన ఆహ్లాదకరమైన వివిధ రూపాలలో గణనాథుల విగ్రహాలు ఇక్కడ లభిస్తున్నాయని ఆయన తెలిపారు, అయినప్పటికీ వనపర్తి జిల్లా కేంద్రంలోని అనేకచోట్ల విగ్రహాలు అందుబాటు ధరలో ఉన్నప్పటికీ విగ్రహ పూజకు సంబంధించిన వస్తువుల ధరలు మాత్రం అమాంతం పెంచి విగ్రహాల ధర కంటే ఎక్కువ అమ్ముతున్నారని వినాయక చవితి ఉత్సవా కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, పూలు ,పండ్లు పూజా సామాగ్రి వస్తువుల ధరలు పెంచుతున్నారని భక్తులు ఆందోళన చెందుతున్నారు, దైవభక్తితో దైవచింతనతో ప్రతి ఒక్క హిందువు ప్రతి పండుగను ఆత్మవిశ్వాసంతో నిజాయితీగా జరుపుకొని దైవభక్తిని చాటుకోవాలని పండుగలు వస్తే చాలు వ్యాపారస్తులు అక్రమంగా డబ్బులు వసూలు చేసి ధరలు పెంచి ప్రజల నెత్తిన భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాపారాలు కొనసాగించడం మంచిది కాదని ఇప్పటికైనా హిందూ ధర్మాన్ని ప్రతి ఒక్కరు పాటించి ప్రతి పండుగకు లభించే వస్తువులను పండ్లు ,పూలు, కూరగాయల ధరలు, పూజ సామాగ్రి, వంట సామాగ్రి ధరలు పెంచకుండా అదుపులో నియంత్రించాలని సంబంధిత అధికారులు తక్షణమే ప్రతి పండుగ రోజు ప్రతి షాపులో దాడులు నిర్వహించాలని భక్తులు కోరుతున్నారు, వినాయక



విగ్రహాల ధరలు కూడా ప్రతి ఒక్కరు లాభాలు ఆశించకుండా దేవుని పేరు మీద ప్రమాణం చేసి విక్రయించాలని వనపర్తి జిల్లా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు, చెప్పేది ఒకటి చేసేది మరొకటి అనే విధంగా





చేయకుండా ప్రతి ఒక్క వ్యాపారస్తుడు ప్రతి పండుగను లాభం కోసం స్వార్థం కోసం వ్యాపారం చేయకుండా దైవభక్తితో వ్యాపారం చేయాలని అప్పుడే దేవుడు కలకాలం ఐశ్వర్యాలు కలిగిస్తాడని ప్రజలు అంటున్నారు, వనపర్తి జిల్లా నే కాక తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో ముఖ్యంగా నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి, గద్వాల, నారాయణపేట, మహబూబ్నగర్, జడ్చర్ల, తదితర పట్టణ ప్రాంతాలలో దోపిడి అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు,

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులు అరెస్ట్ చేసిన

### నెల్లికుదురు సబ్ ఇన్స్పెక్టర్ చిర్రా రమేష్ బాబు



మానుకోట జిల్లా(గౌతమ్ న్యూస్): 1,58,250 రూపాయల విలువ గల 6.33 కేజీల గంజాయి స్వాదినం. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదుర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను నెల్లికుదురు ఎస్.ఐ రమేష్ బాబు సిబ్బందితో కలిసి పట్టుకోవడం జరిగింది. శుక్రవారం సమయం మధ్యాహ్నం 12.00 గంటలకు నమ్మదగిన సమాచారం మేరకు మహబూబాబాద్ నుండి నెల్లికుదుర్ కు వస్తున్న ఆటొ లొ గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 1,58,250 రూపాయలు విలువ గల 6.33 కేజీల నిషేదిత గంజాయిని స్వాదినం చేసుకోని, నిందితులను రిమాండ్ కొరకు కోర్ట్ ముందు హాజరు పరచడం జరిగింది. నిందితుల వివరాలు ఇలా బాబుల మాది, రతన్ బడాయి భేజైవాడ, నిందితులది కలిమిలా గ్రామం, మల్కాంగిరి జోల్లా, ఒడిశా రాష్ట్ర నికి చెందినవారు. ఇట్టి కేసులో నిందితులను పట్టుకున్న నెల్లికుదురు ఎస్.ఐ రమేష్ బాబు మరియు సిబ్బందిని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ అభినందించారు.

## లచ్చి రెడ్డి వ్యాఖ్యలను ముక్తకంఠంతో వ్యతిరేకింస్తున్నం

### ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ వడ్డెబోయిన శ్రీనివాస్



మానుకోట జిల్లా(గౌతమ్ న్యూస్): తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ సమావేశం టీఎన్జీవో భవనం మహబూబాబాద్ లో జరిగింది. ఈ సమావేశానికి టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ చైర్మన్ వడ్డే బోయిన శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఒకరోజు మూలవేతనాన్ని ముఖ్యమంత్రి సహాయనిధికి ఇచ్చినటువంటి నిర్ణయానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నటువంటి డిప్యూటీ తాసిల్దార్ల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా చెప్పుకునే లచ్చిరెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ సమావేశం తీర్మానించనైనది. ఉద్యోగులలో 90% ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలకు ప్రాతినిధ్యం నుంచి టీజీఈజాక్ నిర్ణయాన్ని ఉద్యోగులు అందరూ స్వాగతిస్తుండగా ఈ నిర్ణయాన్ని లచ్చి రెడ్డి ఖండిస్తూ దుష్ప్రచారం చేయడానికి నిరసనగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. జేఏసీ నాయకులు లచ్చి రెడ్డి నిర్ణయాన్ని అందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించారు. ఈ సమావేశంలో జేఏసీ సెక్రటరీ జనరల్ మొహమ్మద్ రఫీ, ప్రిన్సిపాల్ సంఘం అధ్యక్షులు పొక్కుల సదానందం, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మహబూబాబాద్ మండల పిఆర్టియు టీఎస్ నాయకులు కళ్లెం వెంకటరెడ్డి, టి పి టి జిల్లా ఉపాధ్యక్షులు బలాష్టి రమేష్, టి ఎస్ సి పి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి రవి, టీజీవో ఇంటర్ ఫోరం నాయకులు గణేష్, సోమన్న, జేఏసీ నాయకులు బి.హరి నాయక్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## జనరల్ మేనేజర్(పర్సనల్) ఐఆర్ పిఎం గా అదనపు భాధ్యతలు చేపట్టిన

### జిఎం(పర్సనల్) ఈఈ – సిఎస్ఆర్ కవితా నాయుడు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : జిఎం(పర్సనల్) ఈఈ – సిఎస్ఆర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న కవితా నాయుడు గారిని ఇటీవల యాజమాన్యం జిఎం(పర్సనల్) ఐఆర్ – పిఎం అదనపు భాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపద్యం లో జిఎం(పర్సనల్) ఐఆర్ – పిఎం గా బాధ్యతలు చేపట్టిన సందర్భముగా పర్సనల్, సూపర్ బజార్ అధికారులు మరియు కార్మిక సంఘాల నాయకులు కవితా నాయుడు గారిని సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం(పర్సనల్) ఐఆర్ – పిఎం ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచి, విడుదల చెయ్యాలి

### విద్య రంగ సమస్యల పరిష్కారానికి 25 న చలో హైదరాబాద్

### ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్



మానుకోట జిల్లా(గౌతమ్ న్యూస్): విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 25న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మానుకోట జిల్లా, బయ్యారం మండల కేంద్రంలో విద్యార్థులతో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేసి విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గూగులోతు సూర్యప్రకాష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మానుకోట జిల్లా, బయ్యారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించి, అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలు, కెజీబివిలు, గురుకులాలో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని, అద్దె భవనాల్లో నడుస్తున్న నడుస్తున్న గురుకులాలు, సంక్షేమ వసతిగృహాలు స్వంత భవనాలు నిర్మించాలని, గత ఆరేండ్ల నుండి రాష్ట్రంలో పెండింగ్ ఉన్న 8,000 కోట్ల పైగా స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ విడుదల చేయాలని, తెలంగాణ రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రిని తక్షణమే నియమించాలి, యూనివర్శిటీలను అభివృద్ధి చేసి, తక్షణమే వైస్-ఛాన్సలర్స్ ను నియమించాలి. ఖాళీలను భర్తీ చేయాలి. మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచాలని మరియు పలు డిమాండ్లలతో జరిగే "ఎస్ఎఫ్ఐ విద్యార్థి గర్జన" జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వినింగ్ కమిటీ సభ్యులు భూక్యా రాజేష్, మండల నాయకులు వంశి, వరుణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మేట వేసిన రైతుల పొలాలకు ఎకరాకు 30 వేలు నష్టపరిహారం ఇవ్వాలి

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెభోయిన శ్రీనివాస్



బయ్యారం(గౌతమ్ న్యూస్): భారి వర్షాల వల్ల దెబ్బతిన్న పంట పొలాలను సందర్శించిన సిపిఐ బృందం చెరువులు కుంటలు తెగి మట్టి ఇసుక మేట వేసిన పొలాలకు ఎకరాకు 30 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెభోయిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అతి వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగానికి వ్యవసాయ అధికారులు సర్వే చేసి ఎకరాకు 30 వేలు నష్టపరిహారం ఇవ్వాలని, కూలిపోయిన ఇండ్లకు ఇండ్లు మంజూరీ చేయాలని కోరారు. తెగిన చెరువులు కుంటలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. అతి భారీ వర్షాల వలన చెరువులకు గుంటలకు గండిపడి ఇసుక మట్టి పొలాలలో మేట పెట్టడం వలన ఎకరా, రెండు ఎకరాలు ఉన్న రైతులు తీవ్రంగా నష్టపోయారని, మేట మట్టిని తీసివేయడానికి భారీగా ఖర్చు కావడమే కాక వానాకాలం, యాసంగి పంటను నష్టపోవడం జరుగుతుంది కాబట్టి అట్టి రైతులకు ఎకరాకు 30 వేల నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బయ్యారం మండలంలో చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో సిపిఐ బృందం పంట పొలాలను సందర్శించింది.పత్తికి, మిర్చీకి 50 వేలు, వరికి 30 వేలు పంట్ట నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని అన్ని విదాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బయ్యారం మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్,జిల్లా అధ్యక్షురాలు నాదెండ్ల పద్మ,మందనపు రాజు,పులిపాటి రాము,మల్లయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఘణపురపు సేవ ట్రస్ట్, రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన

### సీనియర్ సివిల్ జడ్జి సురేష్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి




మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): ఘణపురపు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్ ఎస్ వి ఎల్ ఫంక్షన్ హాల్లో సుమారు 200 ముస్లిం కుటుంబాలకు నిత్యవసర వస్తువులు మరియు బ్లాంకెట్స్ పంపిణీ చేయడం జరిగింది. మహబూబాబాద్ జిల్లాల్లో పకృతి విలయతాండము మూలంగా నష్టపోయిన కుటుంబాలకు చేయూతనిస్తున్న ఘణపురపు సేవా ట్రస్ట్ కు ముఖ్య అతిథులుగా విచ్చేసిన (డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ )సీనియర్ కోర్టు సివిల్ జడ్జి సురేష్, మహబూబాబాద్ సీనియర్ అసిస్టెంట్ సివిల్ జడ్జి, అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ తిరుపతి (డిస్టిక్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్) చిలుకమారు వెంకటేశ్వర్లు) ఘణపురపు సేవా ట్రస్ట్ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య ట్రస్టు సేవ చైర్మన్ ఘణపురపు సుభాషిని గణపరపు సేవా ట్రస్ట్ మెంబర్ ధరా ఇందుభారతి, మాందాటి శ్రీనివాస్ లు విచ్చేసారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ సీనియర్ కోర్టు సివిల్ జడ్జి సురేష్ మాట్లాడుతూ ఘణపురపు సేవా ట్రస్టు మానవసేవే- మాధవ సేవగా భావిస్తూ చేస్తున్న ఈ కార్యక్రమంలో నేను భాగస్వామ్య అయినందుకు ఘణపురపు సేవా ట్రస్టుకు అభినందనలు తెలుపుతూ రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని, ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నందుకు నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్న ఘణపురపు సుభాషిని అంజయ్య దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద కుమారుడు డాక్టర్ అన్వేష్ లక్ష్మి తేజస్విని చిన్న కుమారుడు డాక్టర్ అరవింద్ రమ్యశ్రీ కూతురు నవ్య శైలేష్ వీరి కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ వీరు చేయబోయే సేవా కార్యక్రమాలకు మా యొక్క సహాయం ఎల్లవేళలా ఉంటుందని భావిస్తున్నా. జూనియర్ సివిల్ జడ్జ్ తిరుపతి మాట్లాడుతూ ఘనపురపు సేవా ట్రస్టు మా సహాయ సహకారాలు ఉంటాయని వారికి అభినందనలు తెలుపుతున్నాను. మరియు చిలకామారి వెంకటేశ్వర్లు, ఘనపురపు సేవా ట్రస్ట్ కు అభినందనలు తెలుపుతూ నా యొక్క సహాయకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారము అందించిన తక్కెళ్ళపల్లి విజిత ప్రభాకర్ రావు (విద్యా భారతి టెక్నో స్కూల్) చిలకమారు వెంకటేశ్వర్లు (డిస్టిక్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్) మరియువేంశెట్టి చంద్రయ్, పారిజాత జ్యువెలర్స్ కు ఘణపురపు సేవా ట్రస్ట్ ద్వారా కృతజ్ఞతలు తెలుపుతున్నాము. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లాలో గత శని, ఆదివారాల్లో సంభవించిన వరదల్లో నష్టపోయిన బాధితులకు అందజేయుటకు జిల్లా న్యాసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో దాతలను సమీకరించడం ద్వారా నిత్యవసరాలను సేకరించి బాధితులకు పంపిణీ చేయు ఉద్దేశ్యంతో, రెడ్ క్రాస్ సంస్థ, మహబూబాబాద్ శాఖ వారిని సంప్రదించగా చైర్మన్ పురిగళ్ల వరప్రసాద్, వైస్ చైర్మన్ డాక్టర్ నెహ్రూ రాథోడ్, రెడ్ క్రాస్ సొసైటీ మెంబర్ వెంకన్న హాజరయి నిత్యావసరాలు అందజేయడం జరిగింది. ఈ నిత్యవసరాలను రెవిన్యూ అధికారుల ద్వారా బాధితులకు అందజేయనున్నట్లు జడ్జి చెప్పారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జ్ తిరుపతి, కోర్ట్ పరిపాలనా అధికారి క్రాంతికుమార్, ఘణపురపు ట్రస్ట్ సేవా వ్యవస్థాపకులు ఘణపురపు అంజయ్య, ఘణపురపు సేవా ట్రస్ట్ చైర్మన్ సుభాషిని, ఘణపురపు సేవా ట్రస్ట్ డైరెక్టర్ మాందాటి శ్రీనివాస్, ఘణపురపు సేవా ట్రస్ట్ డైరెక్టర్ ధరా ఇందు భారతి, ఐఎన్టీయూసి జిల్లా అధ్యక్షులు రామ్ శెట్టి వీరేందర్,టీపీసీసీ సోషల్ మీడియా కార్యదర్శి అంబాల శివకుమార్ టిపిసిసి ఓబిసి కోఆర్డినేటర్ పిండ్రాల రామదాసు, పంజాల యాకయ్య, గాంధీ, వీరన్న, ప్రవీణ్, రాము, నాసర్, మొహమ్మద్ హాలీం, సలీం తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలోని కారుకొండ రామవరం బౌద్ధ ఆరా మాలను సందర్శించిన

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం నియోజకవర్గం కారుకొండ రామవరం బౌద్ధ ఆరామాలను సందర్శించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అనగాకారుకొండ రామవరం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న బౌద్ధఅ రమాలను సందర్శించడం జరిగినది. ముందుగా బౌద్ధ ఆరమాల డెవలప్మెంట్ కమిటీ చీఫ్ అడ్వైజర్ అంతోటి నాగేశ్వరరావు కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి స్వాగతం పలుకుతూ పూల బొకే అందించడం జరిగినది ఆ తరువాత బౌద్ధ ఆరమాల డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షురాలు కొచ్చర్ల రాణి పూల బొకే కూడా అందించడం జరిగినది. తర్వాత కలెక్టర్ ఈ యొక్క ఆరామాలను. ప్రత్యేకంగా చూసి మంత్ర ముగ్దులైనారు ఇక్కడ ఈ యొక్క ఆరోమాలు ఉంటే మనందరికీ గర్వకారణం అని ఈ యొక్క బౌద్ధ ఆరమాలో గౌతమ బుద్ధుడు దీక్ష తీసుకున్న రావి చెట్టు మొక్కలను ఎక్కువగా నాటాలని మరియు ఈ యొక్క ప్రాంగణ%శీ%లో సోలార్ లైటింగ్ లు కూడా ఏర్పాటు చేయాలని ఈ యొక్క ఆరామాల ప్రాంగణంలో ఎవరు కూడా జంతువులు బలి చేయొద్దని మరీ మరీ చెప్పినారు మనం అందరం కూడా ఒకరోజు చెట్లు నాటి కార్యక్రమము చేయాలని. ఈ కార్యక్రమంలోనేను ప్రత్యక్షంగా పాల్గొంటానని కమిటీ సభ్యులకు తెలియజేసినారు అట్లాగే యొక్క బౌతారామాల సందర్శించిన వారిలో బుద్ధవనం ప్రాజెక్టు ఓ ఎస్ డి గౌరవశ్రీ. మల్లెపల్లి లక్ష్మయ్య ,తరువాత ఎన్ బలరాం సార్ ఐ.ఆర్.ఎస్ సింగరేణి చైర్మన్ %డ%మేనేజింగ్ డైరెక్టర్ అప్పుడు డైరెక్టర్ (%ఖుడష%) గా ఉన్నప్పుడు ఈ యొక్క బౌద్ధారమాల సందర్శించిన తర్వాత బౌద్ధారామాలను చూసి ఈ యొక్క బౌద్ధారమలను కచ్చితంగా డెవలప్మెంట్ చేయాలనిఉద్దేశంతో బౌద్ధారమల కమిటీ సభ్యులు అడిగిన వెంటనే సింగరేణి సి.ఎస్.ఆర్ నిధులనుంచి దాదాపు 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగినది యొక్క 20 లక్షల రూపాయలు ఒక మెడిటేషన్ హాల్. వాష్ రూమ్ ఒక బోరింగు. కరెంట్ సప్లై చేయటం కూడా జరిగినది. ఈ యొక్క విషయమును. కలెక్టర్ గారికి చెప్పిన వెంటనే. ఎన్ .బలరాం సార్ కి థాంక్స్ చెప్పినారు అట్లాగే మీరు కూడా ఈ యొక్క బౌద్ధారామాల డెవలప్మెంట్ కు సహకరించాల్సిందిగా కలెక్టర్ కోవటం జరిగినది నేను కంపల్సరీ ఈ యొక్క బౌద్ధారామాలను డెవలప్మెంట్ కు సహకరిస్తానాన్ని హామీ ఇవ్వడం జరిగినది ఈ యొక్కభౌద్ధ అరమాలను విజిట్ చేసినందుకు కలెక్టర్ కి దాన్యవాదాలు తెలియచేసినారు కమిటీ సభ్యులు కార్యక్రమంలో చలపతి రావు , ఎంపీడీవో మరియ మారపాక రమేష్ జనరల్ సెక్రటరీ లాయర్ గ్రామపంచాయతీ కారుకొండ రామవరం పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీ ,కారుకొండ రామవరం గ్రామ సర్పంచ్ బలరాం గ్రామ పంచాయతి సభ్యులు మొదలగు వారు పాల్గొన్నారు.

## చేతన ఫౌండేషన్ ద్వారా వరద బాధితులకు చేయూత

### నిత్యవసర సరుకులు మరియు కూరగాయల పంపిణీ.






బయ్యారం(గౌతమ్ న్యూస్): భారీ వర్షాలకు వరద ప్రవాహంలో పూర్తిగా అన్ని కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్న ఖమ్మం పట్టణంలోని గత ఆరు రోజులపాటు ఫౌండేషన్ ద్వారా ఆహార పదార్థాలు నిత్యవసర సరుకులు కూరగాయలు సుమారు 5000 వేల కుటుంబాలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి విపత్తు సమయంలో అందరూ వరద బాధితులకు అండగా నిలవాలని కోరారు. వరద బాధితులకు అండగా నిలబడి సేవలందిస్తున్న చేతన ఫౌండేషన్ సభ్యులను రాష్ట్ర వ్యవసాయ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఫౌండేషన్ చేస్తున్న సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ సభ్యులు దొడ్డ సీతారామయ్య, ముత్తినేని సురేష్, చంద్రకాని నవీన్, దొడ్డపనేని కృష్ణారావు, షేక్ రషీద్ పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా గుండెల రాయుడు ఏకగ్రీవంగా ఎన్నిక




హైదరాబాద్(గౌతమ్ న్యూస్): సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్,జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు,రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ఆదేశాల మేరకు శుక్రవారం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్"చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి,గుండెల రాయుడు కు హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గుండెల రాయుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ కు మరియు జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు కు,రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ కు, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్"చంటి ముదిరాజ్ కు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గుండెల రాయుడు మాట్లాడుతూ సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్"చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, బత్తుల మహేష్ గౌడ్ ,మాదగోని శ్రీనివాస్ గౌడ్, బోధాస్ రాజు,జి. భాను ప్రసాద్,ఎండి మున్నా,రింగు ధీరజ్, కొమ్ము రాజు,పందుల రాజు గౌడ్ పాల్గొన్నారు..

## వికసిత్ భారత్ లో బిజెపి సభ్యత్వం ముమ్మరం!!

### బిజెపి సభ్యత్వం దేశ ప్రగతికి సోపానం!!

### బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్




నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): భారతీయ జనతా పార్టీ చేపడుతున్న సభ్యత్వ కార్యక్రమం వికసిత్ భారత దేశంలో సభ్యత్వం వికసించే విధంగా ప్రతి ఒక్కరు భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం పొందాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సీనియర్ న్యాయవాది మున్న రవీందర్ పిలుపునిచ్చారు, దేశంలో మూడోసారి ప్రధానమంత్రి పీఠం అధిరోహించిన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో పైనిస్తుందని 2047 సంవత్సరం నాటికి భారతదేశం వికసిత్ భారతదేశంగా తీర్చిదిద్దడమే ప్రధానమంత్రి సంకల్పం ఏకైక లక్ష్యమని ఆయన సందర్భంగా అన్నారు, దేశవ్యాప్తంగా ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని వనపర్తి జిల్లాల్లో ముమ్మరంగా చేపట్టడం జరుగుతుందని గతంలో ఉన్న సభ్యత్వం కంటే ఈసారి రెట్టింపు సభ్యత్వ కార్యక్రమాన్ని చేపట్టి గ్రామ గ్రామాలలో భారతీయ జనతా పార్టీ వైపు ప్రజలు మొగ్గుచూపుతున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు, అందువల్లనే భారతీయ జనతా పార్టీ లో సభ్యత్వని ఊహించని విధంగా చేయించడం జరుగుతుందని మున్నూరు రవీందర్ తెలిపారు, అంతేకాక ఈ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని అందుకోసం ఇప్పటినుంచి ప్రతి ఒక్కరు బిజెపి పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు ముందు చేయాలని ఆయన పిలుపునిచ్చారు, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు బిజెపి పార్టీ బలోపేతానికి నాందిగా ఉంటాయని ఎప్పుడైనా ప్రజలు బిజెపి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చూసి బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు,



## మహబూబాబాద్ జిల్లాల్లో భూపాల్ నాయక్ వితరణ

### వరద ముంపు బాధితులకు నిత్యావసరాలు...



మహబూబాబాద్ (గౌతమ్ న్యూస్): జిల్లాలో వరద భీభత్సవం బారిన పడి సర్వస్వం కోల్పోయిన కుంటుంబాలను ఆదుకొనేందుకు కిసాన్ పరివార్ అధినేత ననావత్ భూపాల్ నాయక్ పెద్ద ఎత్తున సహాయ కార్యక్రమాలు చేసేందుకు ముందుకు వచ్చారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ సూపరిండెంట్ శ్రీ రాంనాథ్ ఆర్ కేకన్ కోరిక మేరకు మహబూబాబాద్ జిల్లాలో ఆహార పదార్దాలు, నిత్యావసర వస్తువులు అందించనున్నారు. వరదల వల్ల సర్వస్వం కోల్పోయిన కురవి మండలం మోదుల గూడెం గ్రామంలోని 40 మందికి బియ్యం అందించారు. శుక్రవారం రోజు నిత్యవసర సరకులను సీనియర్ జర్నలిస్ట్ డి. వై. గిరి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఎన్నో విధాలుగా శాస్త్రీయ పద్ధతులు పాటిస్తూ, వ్యవసాయ ఉత్పత్తులను అంతర్జాతీయంగా ఎగుమతులు చేస్తున్న కిసాన్ పరివార్ ప్రయివేట్ లిమిటెడ్ వారు భూపాల్ నాయక్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లాలో వరద ముంపు బాధితులకు సహాయం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. కిసాన్ పరివార్ బాటలోనే పలువురు వ్యాపార, వాణిజ్య, స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు తమకు తోచిన సహాయం అందించి వరద బాధితులను ఆదుకోవాలని డి. వై. గిరి కోరారు. మహబూబాబాద్ జిల్లాలో వరద భీభత్సవం మమ్మల్ని కలిచి వేసిందని, జిల్లా ప్రజలకు ఏ కష్టం వచ్చిన ఎప్పుడు ఆదుకొనే కిసాన్ పరివార్ ప్రయివేట్ లిమిటెడ్ చైర్మన్ భూపాల్ నాయక్ ముందు ఉంటాడని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కిసాన్ పరివార్, భూపాల్ నాయక్ కురవి టీమ్ బాద్యులు గుగులోత్ భీమా నాయక్, హరిబాబు, మంగీలాల్, మదన్ తదితరులు పాల్గొన్నారు.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
శనివారం - 07 - సెప్టెంబర్- 2024

# యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 339వ రోజు అన్నదాన కార్యక్రమం



వరంగల్ (గౌతమ్ న్యూస్): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో పరకాల పట్టణం , హనుమకొండ జిల్లాకు చెందిన బుర్ర సుజాత - బిక్షపతి దంపతుల కుమరుడు " బుర్ర అభిలాష్ గౌడ్ పుట్టినరోజు " సందర్భంగా ఆటోనగర్ వరంగల్ లో ఉన్న లూయిస్ ఆదర్శ బ్లైండ్ స్కూల్ లో చిన్నారులకు 339వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుర్ర సుజాత - బిక్షపతి , బుర్ర అభిలాష్ గౌడ్ , వేముల రాకేష్ , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , తూనం రాము , యాద రవికుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించాలి

## కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి కి పి.డి.ఎస్.యు. వినతి





వరంగల్(గౌతమ్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఎల్.ఎల్.బి, డిగ్రీ, పీజీ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు బ్యాక్ లాగ్ సబ్జెక్టులు వ్రాసుకునేందుకు తక్షణమే సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు కాకతీయ యూనివర్సిటీ అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీలో పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో విద్యార్థులకు సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించాలని కోరుతూ కె.యు. రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి గారికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రతినిధి బృందంగా ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ గతంలో కరోనా కంటే ముందు కేయూ పరిధిలో డిగ్రీ ,పీజీ , ఎల్.ఎల్.బి, ఇతర అన్ని కోర్సులలో ఒకటి లేదా రెండు సబ్జెక్టులు ఫెయిల్ అయిన విద్యార్థుల విద్య భవిష్యత్తుకు ఇబ్బంది కలగకుండా ఇన్స్టంట్, సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించేదని గుర్తు చేశారు.కాని కెయు అధికారులు గత నాలుగు సంవత్సరాల క్రితం నుండి సప్లమెంటరీ పరిక్షల నిర్వహణను రద్దు చేయడంతో విద్యార్థులు సంవత్సరాల తరబడి మళ్లీ సెమిస్టర్ వచ్చేంతవరకు ఎదురుచూడాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల విలువైన సమయం వృధా కాకుండా , విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో వుంచుకొని యూనివర్సిటీ అధికారులు సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు చొరవ చూపి , విద్యార్థులు పరీక్షలు వ్రాసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని ,యూనివర్సిటీ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర నాయకులు సతీష్, కాకతీయ యూనివర్సిటీ నాయకులు శశి ,పృధ్వి, శివ, సంగీత, అనూష, ప్రశాంత్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ని రాష్ట్ర కార్యదర్శిగా గుండెల రాయుడు ఎన్నిక



హైదరాబాద్(గౌతమ్ న్యూస్): సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్,జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు,రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ఆదేశాల మేరకు శుక్రవారం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్"చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి,గుండెల రాయుడు కు హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గుండెల రాయుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ కు మరియు జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు కు,రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ కు, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్"చంటి ముదిరాజ్ కు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గుండెల రాయుడు మాట్లాడుతూ సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్"చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, బత్తుల మహేష్ గౌడ్ ,మాదగోని శ్రీనివాస్ గౌడ్, బోధాస్ రాజు,జి. భాను ప్రసాద్,ఎండి మున్నా,రింగు ధీరజ్, కొమ్ము రాజు,పందుల రాజు గౌడ్ పాల్గొన్నారు.

# ఎంతమంది రైతులు ఆత్మహత్య చేసుకోవాలి



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్య కారణంగా ఇంకా ఎంత మంది రైతు లు ఆత్మహత్యలు చేసు కోవాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మె ల్యే కేటీఆర్ ప్రశ్నించారు. రుణమాఫీ కాదన్న వేదనతో సురేందర్‌రెడ్డి అనే రైతు ఆత్మహత్య చేసుకోవడం తీవ్రంగా బాధించిందని, వారి కుటుంబానికి శుక్రవారం ఒక ప్రకటనలో ప్రగాఢ సానుభూతి తెలిపారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తమ తప్పును ఒప్పుకొని వెంటనే రైతులందరికీ రుణమాఫీ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ రైతులు ఇలాంటి బాధలు పడొద్దనే తెలంగాణ సాధించుకున్నామని, వచ్చిన తెలంగాణలోనూ రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం తీవ్రంగా బాధిస్తోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశార

# 28న ఓటర్ల తుది జాబితా..!!




## 13న ముసాయిదా వర్షాలు, వరదలతో రీషెడ్యూల్ స్థానిక సంస్థల ఎన్నికలకు ఎస్ఈసీ కసరత్తు


హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ల జాబితా తయారీకి స్టేట్ ఎలక్షన్ కమిషన్ (ఎస్ఈసీ) రీషెడ్యూల్ రిలీజ్ చేసింది. భారీ వర్షాలు, వరదల దృష్ట్యా గతంలో ఇచ్చిన షెడ్యూల్ ను సవరించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ పార్థసారథి గురువారం కొత్త షెడ్యూల్ ప్రకటించారు. వాస్తవానికి గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితా తయారు చేసేందుకు గత నెల 21న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చింది. దాని ప్రకారం ఈ నెల 6న ముసాయిదా, 21న తుది ఓటర్ల జాబితా ప్రచురించాలి. కానీ రాష్ట్రంలో వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో జిల్లాల్లోని అధికార యంత్రాంగం, క్షేత్రస్థాయి సిబ్బంది సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నారు.

### ఇదీ సవరించిన షెడ్యూల్..

సవరించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 13న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేస్తారు. దాన్ని గ్రామ పంచాయతీ, మండల ప్రజాపరిషత్ కార్యాలయాల్లో ప్రదర్శిస్తారు. ఈ నెల 18న జిల్లా ఎన్నికల అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారు. 19న మండల స్థాయిలో ఎంపీడీవోలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తారు. ఈ నెల 14 నుంచి 21 వరకు ఓటర్ల జాబితా ముసాయిదాపై అభ్యంతరాలు స్వీకరిస్తారు. 26న జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో అభ్యంతరాలను పరిష్కరిస్తారు. 28న తుది ఓటర్ల జాబితా విడుదల చేస్తారు.

## నేటినుండి గణపతి నవరాత్రి ఉత్సవాలు

# విఘ్నాలు తొలగించే వినాయకచవితి



హైదరాబాద్ ,(గౌతమ్ న్యూస్): విఘ్నాలు తొలగించే వినాయకచవితి పర్వదినాన్ని ప్రజలు శనివారం నుండి జరుపుకోనున్నారు. భారతీయులు ప్రతి సంవత్సరం భాద్రపదశుద్ధ చవితి రోజున వినాయక చవితి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకుంటారు. ప్రతి పూజలకు ముందు వినాయక పూజ అనంతరమే ఇతర కార్యక్రమాలు ఆరంభం కావడం వినాయకుడి ప్రత్యేకత, ప్రాచీనమైన దైవంగా.... విఘ్నేశ్వరుని భావించి ఆయనకు గణాధిపత్యం ఇవ్వడమే ఇందుకు కారణం..? మొత్తాన్ని 33 కోట్ల మంది దేవతలు వివిధ గణాలుగా విభజించారు. ఆ గణాలకు అధిపతి గణపతి అని వేదాల్లో పేర్కొనబడింది. అదేవిధంగా స్వరూపుడు వినాయకుడు కనుక గణపతిగా వెలుగొందుతున్నాడు.

### సర్వశుభ ప్రదాత శ్రీ వినాయకుడు :

శ్రీ వినాయకుడు సర్వశుభ ప్రదాత. గణాలు అన్నింటికీ అధిష్ఠాన దేవత. గణపతి నాయకుడు లేని సర్వస్వతంత్రుడు వినాయకుడు. సమస్త విఘ్నాలను రూపుమాపి శుభాలను కలుగజేసేవాడు వినాయకుడు. స్వయంభువు అయిన మాలవిరాట్టు ఉద్భవించిన తరువాత ఆయననుండే ముక్కోటి దేవతలూ ఆవిర్భవించారు. దేవతాగణములు ఉద్భవించి, సృష్టి ప్రారంభమైనప్పటి నుండి ఆదిపురుషుడుగా గణపతి పూజలందుకుంటున్నట్లు పురాణాల్లో పేర్కొనబడింది. వినాయకుడు అన్ని యుగాలలో వివిధ రూపాల్లో ఆవిర్భవిస్తాడు. కలియుగంలో తొండంతో, ఏకదంతుడై బొజ్జతో ఉన్న గజాననుణ్ణి ఆరాధిస్తున్నాం.

### గణపతి ఆవిర్భావం అద్భుత ఘటన :

గణపతి దివ్య ఆవిర్భావం ఒక అద్భుత సంఘటన. నలుగుపిండిని నలిచి వినాయకుడిని చేసి ద్వారపాలకుడిగా నిలబెట్టింది పార్వతి, ముందు వెనుకలు చూడకుండా తనను అడ్డగించినందుకు కోపించి శివుడు అతని తల తురిమేశాడు. తర్వాత పార్వతి విచారం చూడలేక తన గణాలను పంపి ఏనుగు తలను తెచ్చి బాలుడికి అతికించి ప్రాణం పోశాడు. పార్వతీదేవి ఆ బాలుని దగ్గరకు తీసుకుని గజవదనా! నీవు శుభకరుడవు, శుభప్రదాతవు, ఇకనుండి నమస్త దేవతలలో ప్రథమార్చన నీకే లభిస్తుందని ఆశీర్వదిస్తుంది. ఆనాటి నుండి ఆ గణనాథుని ప్రథమ పూజ్యుడుగా ఆరాధించడం ప్రారంభమైంది. వినాయకుడిని శ్రీమహాలక్ష్మీ కటాక్షము లభిస్తుందని పురాణాలు చెబుతు న్నాయి. గణపతి ఆరాధన సర్వశుభాలను చేకూరుస్తుంది. త్రిపురాసురుని సంహరించేందుకు బయలుదేరిన సందర్భంలో పరమశివుడు గణపతిని ధ్యానించి,పూజించి విజయం పొందాడట . నారదుని ప్రభోదాల వలన ఇందుమతి రాణి గణపతి మట్టి విగ్రహాన్ని తయారుచేసి చవితినాడు పూజించి తత్ఫలితంగా నాగలోకంలో బంధింపడి ఉన్న తన భర్తను తిరిగి పొందగలిగింది. రుక్మాంగదుడు చింతామణి క్షేత్రంలో గణేషుని పూజించి కుష్టువ్యాధి నుండి విముక్తి పొందాడు. రుక్మిణీదేవి గణనాధుని ఆశీర్వాదంతో ప్రద్యుమ్నుని పుత్రునిగా పొందిందని పురాణాలు చెబుతున్నాయి. వినాయక చవితి రోజున గణపతిని ఆరాధించే వారు సర్వరోగ విముక్తులై ఆరోగ్యప్రద జీవనం గడుపుతారు. పర్వదినం సందర్భంగా బదరి, ఉత్తరేణి, తులసి, మామిడి, గన్నేరు, ఉసిరిక, జాజి, జిల్లేడు, మారేడు, నేరేడు తదితర పత్రులతో పాటు వెలగ పండ్లు, ద్రాక్ష, జామ, అరటి ఇంకా పలు రకాలైన పండ్లు, వేలాడదీసిన పచ్చ పచ్చని పాలవెల్లి కింద బొజ్జగణపయ్యను ఉంచి, పుస్తకాలకు పసుపు, కుంకుమ బొట్లుపెట్టి వివిధ పత్రులతో అర్పించి కుడుములు, ఉండ్రాళ్లతో నైవేద్యం పెట్టి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి పద్యాలు, పాటలు పాడి వయోబేధం లేకుండా ప్రజలు ఆనందోత్సాహాలతో ఈ పండుగను జరుపు కుంటారు. చేయాలనుకున్న కార్యక్రమం ఎటువంటి ఆటంకాలు కలుగకుండా. ఈ పూజను చేయడం ఆనవాయితీగా, సంప్రదాయంగా వస్తోంది. విఘ్నాదిపతి అయిన వినాయకుడిని విధిగా పూజించాలని పలు పురాణాల్లో పేర్కొనడం జరిగింది. వినాయక స్వరూపం విజయానికి సంకేతం. ఒకే దంతాన్ని కలిగి ఉండడం (ఏకదంతం) అద్వైతానికి చిహ్నం. పెద్ద పొట్ట (లంబోదరుడు) బ్రహ్మాండానికి చిహ్నం. చేతిలోని పాశంకుశాలు రాగద్వేషాలను అరికట్టే "సాధనాలు. భాద్రపద శుద్ధ చవితినాడు శ్రీవినాయకుడిని గణాలకు అధిపతిగా పరమశివుడు చేసిన సందర్భంగా ఆ రోజున వినాయకుడిని పూజించడం సంప్రదాయసిద్ధంగా వస్తోంది. 'జై బోలో గణేష్ మహారాజ్ కి', 'గణపతి బొప్పా మోరియా', అంటూ భక్తుల జయజయధ్వానాల మధ్య భిన్న రూపాలలో విభిన్న భంగిమల గణపతులు పర్వదినం సందర్భంగా పూజలందుకోనున్నారు. నవరాత్రి ఉత్సవాలు కూడా నేటితో ఆరంభమై నిమజ్జనంతో ముగుస్తాయి. ఈ న సందర్భంగా కొలువుదీరిన గణనాథులను కొలుస్తూ పలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను పెద్ద ఎత్తున ఉత్సవ కమిటీలు నిర్వహిస్తాయి.

# మున్సిపల్ అవినీతి ఆరోపణలపై దర్యాప్తు చేయాలి

## పట్టణ సమగ్రాభివృద్ధి ప్రణాళిక రూపొందించాలి
## పేదల కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి
## మున్సిపల్ ఆఫీస్ వద్ద ఎంసిపిఐ(యు) ధర్నా

నర్సంపేట (గౌతమ్ న్యూస్): నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలని ముంపుకు గురైతున్న కాలనీలను పేదల నివాసం ఉంటున్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి మౌలిక సదుపాయాలు కల్పించాలని మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై



విచారణ చేపట్టి నిగ్గు తేల్చాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఎంసీపీఐ(యు) ఆధ్వర్యంలో




శనివారం వందలాది మంది పేదలు తమ కాలనీల సమస్యలు పరిష్కరించాలని ప్రదర్శనగా నర్సంపేట మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకొని నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ జనాభా పరంగా పెరుగుతున్న నర్సంపేట పట్టణం అభివృద్ధి పరంగా చాలా వెనుకబడిందని కోట్లాది రూపాయల పన్నులు ప్రభుత్వ బడ్జెట్ వస్తున్న ఆచరణలో పట్టణ ప్రజలకు సరైన మౌలిక సదుపాయాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పాలకవర్గంలోని కౌన్సిలర్లే అవినీతి జరుగుతున్నదని మీడియాలో పేర్కొనడం ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నాయి అనడానికి నిదర్శనం అన్నారు. పాలకవర్గాలు మారుతున్న ప్రజా సమస్యలు పేదల బ్రతుకులు కాలనీల రూపురేఖలు మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొద్ది వర్షం పడితే చాలు అనేక కాలనీలు జలమయంగా మారుతున్నాయని అనేక చోట్ల సరైన మురికి కాలువలు లేక నీరు నిలిచి దుర్గంధం గా మారిపోతున్నాయని దాంతో దోమలు ఈగలు క్రిమి కీటకాలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. దశాబ్దాలుగా పట్టణంలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న ఇంటి నెంబర్లు మంచినీటి నల్లాలు అంతర్గత రోడ్లు మురికి కాలువలు నిర్మించకపోవడం అన్యాయమన్నారు. పట్టణ ప్రజల అవసరాల కోసమని కేటాయించబడ్డ గ్రీన్ ల్యాండ్స్ సైతం ఎక్కడికక్కడ అక్రమణ గురైన పట్టించుకునే పరిస్థితి లేదని ఇప్పటికైనా తక్షణమే గ్రీన్ ల్యాండ్స్ రక్షణకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి అట్టి స్థలాల్లో పార్కులుగా ఆట స్థలాలుగా తీర్చిదిద్దాలన్నారు. పట్టణ పేదల కాలనీలను ముంపుకు గురయ్యే ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదే సందర్భంలో పట్టణ అభివృద్ధికి సమగ్రమైన ప్రణాళిక రూపొందించి ఆచరణలో పెట్టాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన మెమొరాండాన్ని మునిసిపల్ అధికారి నాగరాజు కి అందించారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ జిల్లా కమిటీ సభ్యులు జన్ను రమేష్ పట్టణ నాయకులు గజవెల్లి జగపతి గుజ్జుల శివ గనిపాక బాబు గడ్డం స్వరూప కసుబాల సతీష్ బెజ్జంకి అచల బండారి లావణ్య నర్సయ్య రాజు పాషా ఖాజా దేవమ్మ ప్రమీల తదితరులతో పాటు పేదలు పాల్గొన్నారు.

# మంద మరణం గౌడ సమాజానికి తీరని లోటు జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్

ఖమ్మం(గౌతమ్ న్యూస్): ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ గ్రామంలోనీ రామయ్యగారి ఫంక్షన్ హాల్ లో గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మందా రామారావు గౌడ్ సంస్మరణ సభకు రాష్ట్ర కార్యదర్శి బండి నాగేశ్వరావు గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ది రాములు గౌడ్, తెలంగాణ





గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ అమరగాని వెంకన్న గౌడ్, బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకులు పొడకంటి రాంబాబు, దక్కలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్నె రామారావు గార్లు హాజరై ముందుగా మంద రామారావు గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం జరిగిన సదస్సు లొ పై నాయకులు మాట్లాడుతూ మందా రామారావు గారి మరణం గౌడ సామాజిక వర్గానికి, మోకుదెబ్బకు తీరని లోటుఅని ఆవేదనవ్యక్తపరిచారు. రామారావు గౌడ్ గారు సుదీర్ఘంగా ఖమ్మం జిల్లాలో గౌడజన హక్కుల కోసం ఉద్యమించిన ఉద్యమకారుడు అన్నారు రామారావు ఆశయం కల్లు గీత వృత్తి పై సర్వ హక్కులు మావె అని గలమెత్తిన యోధుడు అన్నారు. మేమెంత మందిమో మాకంత వాట కావాలని ప్రభుత్వాలపై గలమెత్తిన వీరుడు అని కొనియాడారు తన ఆశయ సాధనకోసం ప్రతి గౌడ కులస్తులు పని చేయాలని అదిశగా పనిచేసినప్పుడే రామారావు గారి ఆత్మకు శాంతి చేకూరుతుంది అన్నారు అంతిమంగా బహుజన కులాలను సమీకరించి రాజ్యాధికారం సాధించడమే ఏకైక మార్గం అన్నారు. ఈకార్యక్రమంలో మోకుదెబ్బ జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నర్సింలు గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల కిరణ్ కుమార్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి భైరి అనిల్ కుమార్ గౌడ్, దానయ్య గౌడ్, పెళ్లూరి విజయ్ కుమార్, పి ఆర్ దేవి, అయిత గాని శ్రీనివాస్ గౌడ్, మట్టి ప్రసాద్, వల్లెపు సోమరాజు, రాచమల్ల ఉమా యాదవ్, వీరమల్ల ఊర్మిల గౌడ్, మోడీపెల్లి భాస్కర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరికంటి వెంకట్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ లతో పాటు వివిధ కుల సంఘాల నాయకులు రెండు వేల మంది ప్రజలు గీత కార్మికులు గౌడ కులస్తులు తదిరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోంది



**అమరావతి,:** కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని విమర్శించారు వైసీపీ రాజ్యసభ సభ్యుడు వై.వి సుబ్బారెడ్డి. వరద బాధితులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని.. వరద నష్టాలను కప్పిపుచ్చుకునేందుకు వైసిపి నేతలను అరెస్టు చేయిస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేయిస్తోందని దుయ్యబట్టారు. వైసీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టి, అరెస్టులు చేస్తూ భయాందోళనలకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇల్లు, మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో బాపట్ల మాజీ ఎంపీ నందిగాం సురేష్, వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అరెస్టును ఆయన ఖండించారు. తమ పార్టీ నేతలను అన్యాయంగా కేసుల్లో ఇరికించి అక్రమ అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ అక్రమ అరెస్టులపై న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు. ఇక వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ కి, మాజీ మంత్రి బాలినేని మధ్య ఎలాంటి విభేదాలు లేవని తెలిపారు. బాలినేని వైసీపీకి గుడ్ బై చెప్పబోతున్నారనే ప్రచారంలో నిజం లేదని స్పష్టం చేశారు. ఇక చంద్రబాబు ఇంటిపైకి వరద నీరు రాకుండా బుడగమేరును మళ్ళించారని.. ఆ కారణం వల్లే విజయవాడ ప్రజలు వరదల్లో చిక్కుకొని ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

## అస్సాంలో రూ.22 వేల కోట్ల కుంభకోణం..

### స్పందించిన సీఎం



న్యూఢిల్లీ: ఈశాన్య రాష్ట్రం అస్సాంలో భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. స్టాక్ మార్కెట్ పేరుతో ఓ యువకుడు ఏకంగా రూ.22 వేల కోట్లను దోచేశాడు. విలాసవంతమైన లైఫ్‌స్టైల్‌తో అందరి దృష్టిని ఆకర్షించి.. రెండు రాష్ట్రాలకు చెందిన వందల మందికి టోకరా వేశాడు. అస్సాంకు చెందిన 22 ఏళ్ల విశాల్ ఫుకాన్ అనే యువకుడ్ని వేల కోట్ల రూపాయలు మోసానికి పాల్పడ్డాడనే ఆరోపణపై ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారు. దిబ్రూఘర్‌కు చెందిన ఫుకాన్ తన లగ్జరీ లైఫ్‌స్టైల్, హై ప్రొఫైల్‌తో అసోం, అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన పలువుర్ని స్టాక్ మార్కెట్ పేరుతో ఆకర్షించి.. భారీ కుంభకోణానికి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ సైబర్ ఫ్రాడ్ కేసులపై సీరియస్‌గా ఉన్న అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ.. స్పందించారు. పోలీసులు దర్యాప్తు ప్రారంభించారన్నారు. చట్టపరమైన ప్రక్రియను అనుసరించని పెట్టుబడి బ్రోకర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని అస్సాం ముఖ్యమంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అనేక నకిలీ వ్యాపార సంస్థలు పనిచేస్తున్నాయని అనేక మీడియా నివేదికలు చెబుతున్న తరుణంలో ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ సంస్థలు సెబీ, ఆర్‌బీఐ మార్గదర్శకాలను పాటించడం లేదు. చాలా మంది తమ కష్టార్జితాన్ని పోగొట్టుకున్నారని.. పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ఆన్‌లైన్ ట్రేడింగ్ సంస్థలు డబ్బు పెట్టుబడి పెట్టే వ్యవస్థ లేదన్నారు. ఈ సైబర్ దుండగులు ప్రజలను మోసం చేశారని.. పోలీసులు వారిపై చర్యలు తీసుకోవడం ప్రారంభించారని పేర్కొన్నారు. "సైబర్ మోసగాళ్లకు దూరంగా ఉండాలని ప్రజలను కోరుతున్నాను అని ఆయన అన్నారు. రాష్ట్రంలో నడుస్తున్న మొత్తం రాకెట్‌ను బయటపెడతామని స్పష్టం చేశారు. పెట్టుబడి నెట్‌వర్క్ నడుపుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మంగళూరుకు చెందిన వ్యక్తిని కూడా పోలీసులు అరెస్టు చేశారని గుర్తు చేశారు.

## ఆధార్ కార్డు పై లడ్డు ప్రసాదాల జారి ప్రారంభించాం



**అమరావతి,:** తిరుమల లడ్డు ప్రసాదాలను భక్తులకు పారదర్శకంగా అందించేందుకు దర్శనం చేసుకోని భక్తులకు ఆధార్ కార్డు పై లడ్డు ప్రసాదాల జారి ప్రారంభించామని తెలిపారు ఈఓ శ్యామలరావు. దర్శనానికి వెళ్ళిన భక్తులుకు కోరినన్ని లడ్డులు అందజేస్తామని తెలిపారు. న్యాణమైన నెయ్యి కోనుగోలు కోసం టెండర్ నిబంధనలతో మార్పు తీసుకువచ్చామని వెల్లడించారు. నెయ్యి నాణ్యత పరిశీలనకు నేషనల్ డైరి బోర్డు టీటీడీ కి 80 లక్షల రూపాయలు విలువ చేసే పరికరాలను విరాళంగా అందిస్తున్నారు. అలిపిరి నడక మార్గంలో భక్తులకు టోకేన్లు జారి పున:రుద్దరణ చేస్తామని వివరించారు. సర్వదర్శనం భక్తులుకు వారానికి 1.63 లక్షల టోకేన్లు జారి చేస్తున్నాం. అన్న, ప్రసాదాల తయారిలో వినియోగిస్తున్న సేంద్రియ వ్యవసాయ పదార్దాల వినియోగం పై కమిటిని నియమించాం. టీటీడీ లో ఆధార్ వినియోగం పై కేంద్రం నుంచి అనుమతులు లభించాయి. త్వరలోనే నోటిఫికేషన్ వెలుపడుతుంది. తిరుమల, టీటీడీలో ఏఇ పోస్టుల నియామకానికి సంభంధించిన ప్రకియ బ్రహ్మోత్సవాలు తరువాత ప్రారంభిస్తామని ఈఓ శ్యామలరావు తెలిపారు.


## ఘోర అగ్ని ప్రమాదం..

## 17 మంది చిన్నారులు మృతి.. నిద్రలోనే..



కెన్యాలో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 17 మంది పిల్లలు దుర్మరణం చెందారు. సెంట్రల్ కెన్యా నైరీ కౌంటీలోని ప్రైమరీ స్కూల్ డార్మిటరీలో మంటలు చెలరేగాయి. దీంతో 5 నుంచి 15 ఏళ్ల మధ్య వయస్సున్న 17 మంది విద్యార్థులు నిద్రలోనే సజీవ దహనమయ్యారు. మరో 13 మందికి తీవ్ర గాయాలయ్యాయని పోలీసులు శుక్రవారం నాడు తెలిపారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య పెరిగే ప్రమాదం ఉందని పోలీసులు తెలిపారు. అగ్ని ప్రమాదానికి కారణమేంటో ఇంకా తెలియరాలేదు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నైరీ కౌంటీలోని హిల్‌సైడ్ ఎండరాషా ప్రైమరీలో గురువారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదానికి గల కారణాలను దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసు ప్రతినిధి రెసిలా ఒన్యాంగో తెలిపారు. "మేము కారణాన్ని పరిశీలిస్తున్నాము. అవసరమైన చర్యలు తీసుకుంటాము" అని ఆమె చెప్పారు. మంటలు చెలరేగిన డార్మిటరీలో 150 మందికి పైగా బాలురు ఉన్నారని విద్యా మంత్రిత్వ శాఖ నివేదించింది. చాలా భవనాలు చెక్క పలకలతో నిర్మించబడినందున, మంటలు చాలా వేగంగా వ్యాపించాయి. 824 మంది విద్యార్థులను కలిగి ఉన్న ఈ పాఠశాల, రాజధాని నైరోబీకి ఉత్తరాన 200 కిలోమీటర్ల (125 మైళు ్ళ) దూరంలో ఉన్న దేశంలోని సెంట్రల్ హైలాండ్స్‌లో ఉంది, ఇక్కడ చెక్క నిర్మాణాలు సాధారణం. ప్రాణాల మధ్య తమ బిడ్డల జాడ తెలియకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు పాఠశాల వద్ద శోకసంద్రంలో మునిగిపోయారు. 'ఈ భయంకరమైన సంఘటనను క్షుణ్ణంగా విచారించాలని నేను సంబంధిత అధికారులను ఆదేశిస్తున్నాను. బాధ్యులపై చర్యలు తీసుకోబడతాయి 'అని ఆ దేశ అధ్యక్షుడు విలియం రూటో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో రాశాడు.

## కృష్ణమ్మ పరవళ్లు.. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు మళ్లీ భారీ వరద




**హైదరాబాద్, :** పరివాహక ప్రాంతంలో కురిసిన వర్షాల నేపథ్యంలో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులన్నీ దాదాపు నిండుకుండల్లా మారిపోయాయి. శ్రీశైలం, నాగార్జున జలాశయాలు పూర్తిగా నిండిపోగా.. గేట్లను ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు 2 గేట్లు ఎత్తి దిగువగా విడుదల చేస్తున్నారు. కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో ముమ్మరంగా విద్యుదుత్పత్తి చేసి మొత్తంగా 67,977 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 1.33 లక్షల క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం గరిష్ట నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 884.80 అడుగుల వరకు నీటి నిల్వ ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు గరిష్ఠ నీటి నిల్వ 215.80 టీఎంసీలకు ప్రస్తుత నీటి నిల్వ 214.36 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఈ క్రమంలోనే నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు మళ్లీ భారీగా వరద పెరిగింది. 8 క్రస్ట్ గేట్లను ఐదు అడుగుల మేర ఎత్తి 64,636 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. ఇన్ ఫ్లో 1,55,845 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 72,845 క్యూసెక్కులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుత నీటి మట్టం 589.80 అడుగులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా.. ప్రస్తుత సామర్థ్యం 311.4474 టీఎంసీలుగా ఉంది. ఇరు ప్రాజెక్టులను చూసేందుకు పర్యాటకులు తరలివెళ్తున్నారు.

# మణిపూర్ మళ్లీ ఉద్రిక్తం




నివురు గప్పిన నిప్పులా ఉన్న మణిపూర్ మళ్లీ రాజుకుంది. ఎప్పుడు ఎక్కడ ఏం జరుగుతుందో తెలియని భయాందోళనలు ఆ రాష్ట్ర ప్రజలను వెన్నాడుతున్నాయి. ఆది, సోమవారాల్లో కొన్ని గ్రామాలపై డ్రోన్లతో దాడులు జరగటంతో మళ్లీ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కుకీ, మెయితీ తెగల పోటాపోటీ ప్రదర్శనలు, తమ తమ డిమాండ్ల పునరుద్ఘాటన మళ్లీ తెర మీదికి వచ్చి, పరిస్థితిని ఉద్రిక్తభరితం చేస్తున్నాయి. డబుల్ ఇంజను ప్రభుత్వాలు ఉంటే రాష్ట్రాన్ని అభివృద్ధితో ఆకాశానికి చేరుస్తామని డాంబికాలు పలికే బిజెపి మణిపూర్‌లో 2022 నుంచీ ఏలుబడిలో ఉంది. అప్పుడూ ఇప్పుడూ కూడా కేంద్రంలో మోడీ నాయకత్వంలోని ఎన్డీఎనే అధికారంలో ఉంది. కానీ, ఈ డబుల్ ఇంజను పాలకులు మణిపూర్‌కి ఏ మేలూ చేయకపోగా, తెగల మధ్య ఉన్న విబేధాలను విద్వేష విధ్వంస స్థాయికి తీసుకెళ్లారు. కొండల్లో నివాసం ఉంటూ అభివృద్ధికి దూరంగా ఉన్న కుకీల ప్రయోజనాలకు భంగం కలిగించే విధానాలకు, నినాదాలకు కాషాయ పార్టీ బహిరంగంగానే కొమ్ము కాచింది. రాష్ట్రం మొత్తానికి ముఖ్యమంత్రిగా వ్యవహరించాల్సిన బీరేన్ సింగ్ మెయితీల ప్రతినిధిగానే అనేక సందర్భాల్లోనూ వ్యాఖ్యానించి, కుకీల్లో అభద్రతను పెంచాడు. మెయితీలకు గిరిజన గుర్తింపు ఇవ్వొద్దన్న డిమాండుతో ప్రదర్శనలు జరిపిన కుకీలపై రాష్ట్ర ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించింది. సరిగ్గా 16 నెలల క్రితం కుకీ గ్రామాలపైనా, కుకీ తెగ మహిళల పైనా అల్లరిమూకలు సభ్యసమాజం తలదించుకునేంత అమానవీయంగా హత్యలకు, అత్యాచారాలకు, మూకుమ్మడి దాడులకు, దహనాలకు పాల్పడినా, బిజెపి ప్రభుత్వం పట్టించుకోలేదు. బాధిత మహిళలు, పురుషులూ పోలీసుల శరణు కోరినా రక్షణ దొరకలేదు. ముష్కర మూకల దాడులూ, దౌర్జన్యాలను రాష్ట్ర ప్రభుత్వం తనకు తానుగా నివారించే ప్రయత్నం చేయలేదు. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్, రాష్ట్ర ప్రభుత్వమూ ఒక పక్షానికి అనుకూలంగా వ్యవహరించారన్న విమర్శలు అప్పట్లోనే పెద్దఎత్తున వచ్చాయి. ఈ అనుమానాలను బలపరుస్తూ, ఇటీవల ముఖ్యమంత్రి సంభాషణల ఆడియో టేపులు వెలుగు చూసి, కలకలం సృష్టించాయి. మెయితీయులకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకోబోతున్నట్టు వార్తలు వెలువడి, కుకీల్లో ఆందోళన పెరగటానికి కారణమయ్యాయి. ప్రపంచమంతా దిగ్భ్రాంతి చెందిన అమానవీయ సంఘటనలు మణిపూర్‌లో జరిగినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ తగిన విధంగా స్పందించలేదు. దేశంలోని వివిధ ప్రాంతాల్లోనూ, వివిధ దేశాల్లోనూ విస్తృతంగా పర్యటించే ప్రధాని మోడీ ఇంతవరకూ మణిపూర్‌ని సందర్శించలేదు. బాధితులను పరామర్శించలేదు. ప్రతిపక్షాలు పెద్దపెట్టున పార్లమెంటులో నినదించినా, నిరసన వ్యక్తం చేసినా మణిపూర్ పరిస్థితులను మెరుగుపర్చటానికి నిర్దిష్ట కార్యాచరణకు పూనుకోలేదు. గతేడాది మే నాటి దమనకాండ కారణంగా సర్వం కోల్పోయిన వేలాదిమంది ఇప్పటికీ సహాయక శిబిరాల్లోనే తలదాచుకుంటున్నారు. చాలామంది రాష్ట్రాన్ని విడిచిపెట్టి, ఎక్కడెక్కడికో వెళ్లిపోయారు. విద్వేష మూకల దాడుల కారణంగా చదువులను సగంలోనే వదిలేసి, పారిపోయిన యూనివర్సిటీ విద్యార్థులు తిరిగి చేరలేదు. అల్లర్లలో ఆచూకీ లేకుండా పోయిన అనేకమంది గురించి వారి కుటుంబ సభ్యులకు ఇంతవరకూ ఏ సమాచారమూ లేదు. "మా బిడ్డ ప్రాణాలతో లేదని మాకు తెలుసు. కనీసం ఆ విషయాన్ని నిర్ధారించండి. సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు జరుపుకునే అవకాశం కల్పించండి." అని ఉమన్ అనే ఓ తండ్రి ఇప్పటికీ అధికారుల చుట్టూ తిరుగుతుండడం పాలకుల నిర్మూచితనానికి ఒక నిదర్శనం. కలిసి జీవించాల్సిన ప్రజల మధ్య ఏ కారణం చేత విబేధాలు ఏర్పడ్డా ప్రభుత్వాలు జోక్యం చేసుకొని, సయోధ్య కుదిర్చే చర్యలను చేపట్టాలి. శాంతి, సామరస్యం నెలకొనేలా కృషి చేయాలి. మైనార్టీ – మెజార్టీ అనే సంకుచిత ఆలోచనలతో రాజకీయ లబ్ధి కోసం మాత్రమే పనిచేస్తే అది దేశ ప్రయోజనాలకు తీవ్రమైన విఘాతం కలిగిస్తుంది. ఈశాన్యాన సరిహద్దు రాష్ట్రంగా ఉన్న మణిపూర్‌లో శాంతిభద్రతలు, ప్రజల సమైక్య జీవనం చాలా అవసరం. అల్లర్లకు ఆజ్యం పోసేలా కాక శాంతి సామరస్యాలు నెలకొల్పేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా తక్షణ చర్యలు చేపట్టాలి.

# దేనికి సంకేతం.?




ఆర్థిక వ్యవస్థ పనితీరుకు కొలమానంగా భావించే స్థూల దేశీయ ఉత్పత్తి (గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్టు–జిడిపి) గణాంకాల్లో వృద్ధి తగ్గుదల నమోదు కావడం చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024–25 తొలి త్రైమాసికానికి సంబంధించిన గణాంకాలను నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీసు (ఎన్ఎస్ఓ) కొద్ది రోజుల క్రితం విడుదల చేసింది. దీని ప్రకారం ఏప్రిల్–జూన్ మధ్య కాలంలో 6.7 శాతం వృద్ధి మాత్రమే నమోదైంది. గడిచిన పదిహేను నెలల కాలంలో ఇంత తక్కువ స్థాయిలో జిడిపి వృద్ధి నమోదు కావడం ఇదే మొదటిసారి. గత ఏడాది ఇదే కాలంలో 8.2 శాతంగా జిడిపి వృద్ధి ఉంది. రిజర్వు బ్యాంకు అంచనాల కన్నా కూడా ఈ ఏడాది సాధించిన వృద్ధి చాలా తక్కువ. గత సంవత్సరం ఏడాది పొడవునా సగటున 8 శాతం జిడిపి వృద్ధి నమోదు కావడంతో ఈ ఏడాది తొలి త్రైమాసికంలో 7.2 శాతం జిడిపి వృద్ధిని తొలుత ఆర్‌బిఐ అంచనా వేసింది. ఆ తరువాత దానిని సవరించి 7.1 శాతం వృద్ధి ఖాయమని పేర్కొంది. దానికి భిన్నంగా వాస్తవ గణాంకాల్లో గణనీయమైన తగ్గుదల నమోదు కావడంతో భిన్న వ్యాఖ్యానాలు వెలువడుతున్నాయి. మరోవైపు స్థూల విలువ జోడింపు (గ్రాస్ వాల్యూ యాడెడ్–జివిఎ) గణాంకాలు కూడా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తగ్గు ముఖం పట్టాయి. జివిఎ 8.3 శాతం నుండి 6.8 శాతానికి తగ్గినట్టు తాజా గణాంకాలు చెబుతున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోడితో పాటు, ఆయన వందిమాగాధులు ప్రతిరోజు ఘనంగా చెప్పుకుంటున్న సమయంలోనే వృద్ధి లెక్కల్లో వేగవంతమైన తిరోగమనం చోటుచేసుకోవడం గమనార్హం. ఈ పతనానికి గల కారణాలను గుర్తించి సరిదిద్దడానికి బదులుగా మోడీ ప్రభుత్వం సాకులు వెతుకుతోంది. ఎన్ఎస్ఓ గణాంకాలు వెల్లడించిన తరువాత స్పందించిన ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పతనానికి కారణంగా చూపడం విడ్డూరం. ఎన్నికల కోడ్ కారణంగా వివిధ పథకాలపైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసే వ్యయం గణనీయంగా తగ్గడమే దీనికి ప్రధాన కారణమని ఆయన అన్నారు. వ్యవసాయ రంగంలో నెలకొన్న పరిస్థితులు మరో కారణమని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సలహాదారు వి.అనంత నాగేశ్వరన్ కూడా ప్రభుత్వ ఖర్చు తగ్గుముఖం పట్టడం వృద్ధి పతనానికి కారణమని అన్నారు. ఇది ఆర్థిక వ్యవస్థ పురోగతికి ప్రభుత్వ వ్యయం పెరుగుదల కారణమని అంగీకరించినట్టే. కానీ దీనిని అవకాశంగా తీసుకుని ప్రైవేటు భాగస్వామ్యాన్ని మరింతగా పెంచాలని, ప్రభుత్వ రంగ సంస్థల మానిటైజేషన్‌ను మరింత వేగంగా పూర్తి చేయాలన్న సూచనలు 'కార్పొరేట్' మేధావుల నుండి వస్తున్నాయి. అయితే, వాస్తవం దానికి భిన్నం. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలే ఈ పరిస్థితికి కారణం. ఆ విధానాల కారణంగానే దేశంలో ప్రజల మధ్య అంతరాలు పెరుగుతున్నాయి. దేశంలో పెరుగుతున్న పేదరికాన్ని, ఆకలి కేకలను ఐక్యరాజ్యసమితి నుండి అనేక అంతర్జాతీయ నివేదికలు ఎత్తి చూపాయి. నిరుద్యోగం, ఉపాధి రహిత పరిస్థితులు పెరుగుతున్న తీరును అనేక నివేదికలు వివరించాయి. పెరుగుతున్న నిత్యావసర ధరలు చుక్కలను చూడటం ప్రజానీకానికి రోజూ అనుభవంలో ఉన్నదే! దీనిని నివారించడానికి ప్రభుత్వ ఖర్చును, ముఖ్యంగా పేదల కోసం చేసే ఖర్చును భారీగా పెంచాలని, ప్రజల కొనుగోలు శక్తిని పెంచడానికి, ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎందరో నిపుణులు, ఆర్థికవేత్తలు సూచించినా కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలుకు నిధుల దిగ్గోతే దీనికి నిదర్శనం! వ్యవసాయ రంగంపైన ఇటువంటి నిర్లక్ష్యాన్నే మోడీ ప్రభుత్వం చూపించింది. కనీస మద్దతు ధర చట్టం కోసం ఏళ్ల తరబడి రైతాంగం చేస్తున్న ఆందోళనలను పట్టించుకోకపోగా, యూరియాతో పాటు ఇతర ఎరువులకు ఇస్తున్న సబ్సిడీ మొత్తంలో కోత పెడుతోంది. అదే సమయంలో వ్యవసాయాన్ని కూడా కార్పొరేటీకరించేందుకు పథకాలు రూపొందిస్తోంది. దేశ వ్యాప్తంగా ప్రజల జీవన ప్రమాణాల్లో పెరుగుతున్న అంతరాలే మోడీ ప్రభుత్వ విధానాల వైఫల్యానికి నిదర్శనం. గణాంకాల్లో మాయాజాలం చేసి బూటకపు వృద్ధిని చూపించినా ఎక్కువ రోజులు ఆ టక్కుటమార విద్యలు వాస్తవాలు వెల్లడికాకుండా ఆదుకోలేవు.

# మోడీజీ క్షమాపణలు దేశ ప్రజలకు కదా చెప్పాలి



ఆగస్టు 26న మాల్వాన్ తహసిల్ సింధు దుర్గ లోని రాజ్‌కోట్ కోటలో 35 అడుగుల ఛత్రపతి శివాజీ విగ్రహం విరిగిపడింది. ఊరికే విరగడం కాదు. ముక్కలు ముక్కలై చెల్లా చెదురైంది. వర్షానికి విగ్రహం రంగు కూడా పోయింది. అంటే, నాణ్యతా ప్రమాణాలు ఎంత గొప్పగా ఉన్నాయో తెలుస్తూనే ఉంది. ఈ విగ్రహాన్ని 9 నెలల క్రితం మహారాష్ట్రలోని బిజెపి ప్రభుత్వం తయారు చేయించగా, దేశ ప్రధాని నరేంద్ర మోడీతో ప్రారంభోత్సవం చేయించారు. విగ్రహ నిర్మాణానికి ఆరు నెలల సమయం పట్టింది. ఆవిష్కరణ అయిన 9 నెలలకు ఎంచక్కా అది కూలిపోయింది. రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ అవినీతి బహిర్గతమైంది. 17వ శతాబ్దపు మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ గురించి ఈ దేశ ప్రజలకు తెలుసు. మహారాష్ట్ర ప్రజల మెప్పు పొందడానికి, వారి ఓట్లు రాబట్టుకోవడానికి బిజెపి ప్రభుత్వాలు శివాజీ విగ్రహం అక్కడ ఏర్పరిచాయి. కానీ, కమీషన్ల కక్కుర్తి లేకుండా, అవినీతి లేకుండా ఏర్పాటు చేయిస్తే ఈ దుస్థితి వచ్చేది కాదు కదా? మళ్ళీ, జరిగిన తప్పు సరిదిద్దుకోవడానికి ఆ తప్పు తన మీద వేసుకుని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ శిథిలమైపోయిన శివాజీ విగ్రహానికి క్షమాపణలు కోరారు. అది కూడా దేశ ప్రజలను వంచించడమే నన్నది గ్రహించుకోలేదు. పైగా, గత పదేళ్ళలో చేస్తూ వచ్చిన అవివేకపు పనులకు, అరాచకాలకు ఆయన ఈ దేశ ప్రజలకు ఎన్నెన్ని సార్లు ఎంతెంత మందికి క్షమాపణలు చెప్పాలో లెక్కలేసుకోగలరా? తన నాటకాల్ని దేశ ప్రజలు, గ్రహిస్తున్నారని తెలుసుకోకుండా నటిస్తూ ఉండడం ఒక తప్పయితే– తెలుసుకున్నా, సరిదిద్దుకోవడం మానేసి అదే పాత పద్ధతిలో తప్పులు చేస్తూ ఉండడం – మరొక తప్పు. ఈ క్షమాపణల నాటకం దోషులైన మహారాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వారి అనుచర గణాన్ని రక్షించడానికి! దేశ ప్రజల దృష్టి వారిపై పడకుండా దేశ ప్రధాని తాపత్రయం పడ్డట్టుగా స్పష్టంగా తెలిసింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే–తన కూమారుడు శ్రీకాంత్ షిండే స్నేహితుడైన జైదీప్ ఆప్టేకు విగ్రహం తయారు చేసే కాంట్రాక్టు ఇచ్చాడు. జైదీప్ ఆప్టేకు విగ్రహాల తయారీలో అనుభవం లేదు. అంత పెద్ద కాంట్రాక్టు అతనికి ఎలా ఇచ్చారూ? తండ్రి షిండే ముఖ్యమంత్రి. కొడుకు షిండే పార్లమెంటు మెంబరు. మరి వారసత్వ పాలన గురించి మాట్లాడే అర్హత బిజెపి నాయకులకు ఉందా? ఈ వివరాలన్నీ శివసేన (యుబీటి) యం.పి. ప్రియాంక చతుర్వేది ప్రకటిస్తూ–మహారాష్ట్ర సి.యం. డిప్యూటీ సి.యం, పి.డబ్ల్యు.డి మంత్రుల పేర్లు ఎఫ్ఐఆర్‌లో చేర్చాలని, నిష్పాక్షికంగా విచారణ జరిపించాలనీ డియాండ్ చేశారు. డాబుగా వచ్చి ఆవిష్కరణలు చేయడం కాదు, చారిత్రక పురుషుల నుండి నేర్చుకోవాల్సిన అంశాలు నేర్చుకోవాలి కదా! చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడమే వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడం–నైపుణ్యం. పూర్తి చేయడం– సామర్థ్యం. ఇందులో ఏ ఒక్కటీ లేని నేటి దేశ నాయకులు చేసే పనులు ఇలాగే ఉంటాయి. "నువ్వు చూపించే దాని కన్నా, నీ దగ్గర ఎక్కువగా ఉండాలి. నీకు తెలిసిన దానికన్నా నువ్వు తక్కువగా మాట్లాడాలి" అంటాడు ఇంగ్లీషు మహాకవి విలియం షేక్స్పియర్. ఈ దేశ ప్రధాని విదేశాలలో తిరిగేప్పుడు–తను యుద్ధ భూమి నుండి రాలేదని బుద్ధ భూమి నుంచి వచ్చానని–బీరాలు పలికే నరేంద్ర మోడీకి బుద్ధుడి పేరెత్తే అర్హత ఉందా? మణిపూర్ మారణకాండ తన హయాంలోనే జరిగిందన్న విషయం గుర్తు చేసుకోరా? అంతేకాదు, శతాబ్దాల క్రితం శివాజీ చేపట్టిన సంస్కరణ లేమిటీ? తను ప్రచారం చేసిన కుసంస్కారాలేమిటీ? కొంచెమైనా ఆలోచించుకోరా? ముక్కలైన శివాజీ విగ్రహానికి క్షమాపణలు చెప్పడం కాదు. ఆయన జీవించిన కాలంలో ఆయన పరిపాలన ఎలా ఉంది? తన పరిపాలన ఎలా ఉందీ–అనేది ఆత్మ విమర్శ చేసుకోవాలి కదా? ఏదీ మరి? "చక్కటి వ్యవసాయ విధానం ద్వారా రైతుల హృదయాలను గెలుచుకున్న ఛత్రపతి శివాజీ– అని మహాత్మా జ్యోతిరావు పూలే శివాజీని ప్రశంసించారు. మోడీ ఏం చేశారు? నల్లచట్టాలు తెచ్చి రైతుల ఉసురుపోసుకున్నారు. వాళ్ళు ఏళ్ళ కేళ్ళు ఢిల్లీ సరిహద్దుల్లో సమ్మె చేస్తుంటే, అస్తమానం విదేశాల్లో పర్యటించే భారత ప్రధానికి ఢిల్లీ సరిహద్దుకు వెళ్ళే తీరిక లేకుండా పోయింది. వాళ్ళడిగిన లీగలైజ్‌డ్ ఎం.ఎస్.పి ఇవ్వలేదు. శివాజీ తన సైన్యంలో 30 శాతం మంది ముస్లింలను చేర్చుకున్నాడు. ఉదాహరణకు ముఖ్య సేనాధిపతి దౌలత్ ఖాన్, ఆయుధాగార అధిపతి ఇబ్రహీంఖాన్. విదేశీ వ్యవహారాల బాధ్యుడు ముల్లా హైదర్, వీరేగాక తన అంగరక్షకులుగా మాదానీ మెహరత్–మెహర్ సిద్దీలాల్ లను నియమించు కున్నాడు. మోడీ ఏం చేశారు. తన ప్రతి ప్రసంగంలో, ముస్లింలపై ద్వేషం వెళ్ళగక్కారు. 'వస్త్రధారణతోనే వారిని గుర్తు పట్టొచ్చు' నని ద్వేషాన్ని వెదజల్లారు. శివాజీ తన సామ్రాజ్యంలోని కోటలకు దళితులకు అధిపతులుగా చేస్తే, మోడి పాలనలో దళితులు నరక యాతనను అనుభవిస్తున్నారు. ఓడిపోయిన రాజ్యం లోని స్త్రీలను ఎత్తుకొచ్చి ఉంపుడుగత్తెలుగా చేసుకునే దుర్మార్గమైన సంప్రదాయాన్ని రద్దు చేసిన స్త్రీల పక్షపాతి ఛత్రపతి. ఇక మహిళల విషయంలో మోడీ నిర్ణయాలు ఎంత అధ్వాన్నంగా ఉంటూ వచ్చాయో మనం చూస్తూనే ఉన్నాం. కట్టుకున్న భార్యకే న్యాయం చేయలేదు. మహిళల్ని మణిపూర్‌లో నగంగా ఊరేగించినా, అది తన దేశంలో జరగలేదన్నట్టు – ఉలుకూ పలుకూ లేదు. మణిపూర్ సందర్శించక పోవడం ఆయన ఎంత పిరికివాడోనన్నది తెలియజేస్తుంది. లైంగిక వేధింపులకు గురైన మహిళా రెజ్లర్లు సమ్మె చేస్తే పట్టించుకోలేదు మోడీ. అందుకు కారకుడైన బిజెపి నేత బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌ను చట్టానికి అప్పగించలేని దుర్బలుడు. పైగా మహిళా రెజ్లర్ వినేశ్ ఫోగాట్‌ను 'ఛాంపియన్లకే ఛాంపియన్' అని మాటలతో సరిపుచ్చడం మోసకారితనానికి పరాకాష్ట. తన రాజ భవనం ముందే ముస్లింల ప్రార్థనా స్థలం కట్టించిన శివాజీలో పర మత సహనం ఏ స్థాయిలో ఉండేదో ఊహించుకోవాల్సిందే! నేటి ఆర్ఎస్ఎస్ – బిజెపి ప్రభుత్వం ఇతర మతాల వారిని రెండో శ్రేణి పౌరులుగా భావించి, వారి ఇళ్ళ మీదికి బుల్డోజర్లు పంపుతున్న ఘటనలు మనం చూస్తున్నాం. వీరికి సుప్రీం కోర్టు ఉత్తర్వులన్నా లెక్క లేదు. దేశ ప్రజల సంపద కొల్లగొట్టి, కార్పోరేట్లకు పంచుతూ వారికి సేవ చేసే ఇలాంటి నాయకుల్ని భరిస్తూ ఉండడం ఇంకా అవసరమా?

## బుడమేరు గండి పడిన ప్రాంతంలో కుండపోత వర్షం



**అమరావతి,:** విజయవాడలోని బుడమేరులో గండి పడిన ప్రాంతంలో ప్రస్తుతం కుండ పోతగా వర్షం కురుస్తుంది. వర్షం కురుస్తున్నప్పటికీ గండి పూడ్చివేత పనులు దగ్గరుండి చేయిస్తున్నారు మంత్రి నిమ్మల రామానాయుడు. గండి పూడుస్తూనే మరోవైపు నీటిని కట్టడి చేసేందుకు ప్రయత్నాలు చేపడుతున్నారు. మచిలీపట్నం నుంచి వచ్చిన మర బోట్లను బుడమేరు గండి పడిన ప్రాంతానికి తరలించారు అధికారులు. సరుకు బాదులు నిలబెట్టి నీటిని తాత్కాలికంగా రేకుల ద్వారా వరద నీటికి అడ్డుకట్ట వేయాలని భావిస్తున్నారు అధికారులు. మరోవైపు గండి పడిన ప్రాంతానికి పెద్ద స్థాయిలో చేరుకుంటుంది ఆర్మీ. సిక్స్ మద్రాస్ మిలిటరీ బెటాలియన్ నుంచి 120 మంది అధికారులు, జవాన్లు చేరుకుంటున్నారు. మరికొద్ది సేపట్లో మిలిటరీ ఆధ్వర్యంలో మరమ్మత్తులు చేపట్టేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. తాత్కాలికంగా రాడ్డులతో వంతెనల్లాగా నిర్మాణం చేసి దాంట్లో రాళ్లు వేసి పూడుస్తాం అంటున్నారు మిలటరీ అధికారులు. మరికొద్ది సేపట్లో బుడమేరు గండి పడిన ప్రాంతానికి చేరుకోనుంది మిలటరీ అధికారుల సామాగ్రి.

## కాంగ్రెస్‌లో చేరిన వెంటనే.. వినేష్ ఫొగట్ సంచలనం



**న్యూఢిల్లీ,:** పారిస్ ఒలింపిక్స్ 2024లో అనర్హత వేటుకు గురైన భారత మహిళా రెజ్లర్ వినేష్ ఫొగట్.. సంచలనాలకు తెర తీశారు. రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. రెజ్లింగ్ రింగ్ నుంచి ఎన్నికల బరిలో దిగబోతోన్నారు. సహచర రెజ్లర్ బజరంగ్ పునియాతో కలిసి రాజకీయాల్లో అరంగేట్రం చేశారు. కాంగ్రెస్ పార్టీ తీర్థాన్ని పుచ్చుకొన్నారు. ఢిల్లీలో గల అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కేంద్ర కార్యాలయంలో.. ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, హర్యానా పీసీసీ చీఫ్ ఉదయ్ భాన్, ఇన్‌ఛార్జ్ దీపక్ బబారియా సమక్షంలో వారు కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు. అనంతరం అక్కడే విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశ ప్రజలకు ధన్యావాదాలు తెలియజేశారు. మహిళా రెజ్లర్లు ఎదుర్కొన్న లైంగిక వేధింపుల విషయంలో ఢిల్లీలో తాము చేపట్టిన ఆందోళనలకు ప్రజలు అండగా నిలిచారని వ్యాఖ్యానించారు. పారిస్ ఒలింపిక్స్‌లో అనర్హత వేటుకు గురైనప్పుడూ ఎంతగానో ఆదరించి, అక్కున చేర్చుకున్నారని పేర్కొన్నారు. రోడ్ల మీద ఉంటూ రోజుల తరబడి తాము న్యాయంకోసం ఆందోళన చేసిన సమయంలో ఒక్క భారతీయ జనతా పార్టీ మినహా మిగిలిన అన్ని పక్షాలు కూడా తమకు మద్దతు ప్రకటించాయని వినేష్ ఫొగట్ గుర్తు చేశారు. దేశ నిర్మాణం కోసం ఎంతో త్యాగం చేసిన కాంగ్రెస్ పార్టీలో చేరడం గర్వంగా ఉందని అన్నారు. ఆందోళనలు చేస్తోన్న సమయంలో తమ పనైపోయిందంటూ కొంతమంది అసంబద్ధ వ్యాఖ్యానాలు చేశారని, వాటన్నింటికి తాము చేతలతో సమాధానం ఇచ్చామని అన్నారు. పారిస్ ఒలింపిక్స్‌లో ఫైనల్స్ వరకు వెళ్లి.. సత్తా నిరూపించుకున్నామని చెప్పారు.ఇప్పుడు దేశ ప్రజలకు చేతనైనంత సహాయం చేయాలని దేవుడు ఆజ్ఞాపించాడని, అంతకంటే పుణ్యకార్యం మరొకటి ఉండదని అన్నారు. రెజ్లింగ్‌లో ప్రత్యర్థిపై విజయం సాధించడానికి ఎంత చిత్తశుద్ధి, అంకిత భావంతో కష్టపడతామో రాజకీయాల్లో కూడా అంతే పట్టుదలతో ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని రాజీలేని పోరాటం కొనసాగిస్తామని వినేష్ ఫొగట్ స్పష్టం చేశారు. సడక్ టు సంసద్ నినాదంతో ఎన్నికల్లో పోరాడుతామని అన్నారు. త్వరలో జరగబోయే హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో వినేష్ ఫొగట్, బజరంగ్ పునియా పోటీ చేయడం లాంఛనప్రాయమే. వారిద్దరి కోసం మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు– చరీ? దాద్రి, బద్లి, ఝులానా పేర్లను పరిశీలిస్తోన్నారు. సామాజిక వర్గాల వారీగా వినేష్ ఫొగట్, బజరంగ్ పునియాకు బలమైన ఓటుబ్యాంక్ ఉండటమే దీనికి కారణం.

## ఆ విద్యార్థులకు గుడ్ న్యూస్.. మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు




**హైదరాబాద్, :** తెలంగాణ విద్యార్థులకు మంత్రి సీతక్క గుడ్ న్యూస్ చెప్పారు. తాజాగా ఆమె మీడియాతో మాట్లాడారు. విద్యార్థులే మా ప్రజా ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అని తెలిపారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించేలా అంతా కృషి చేయాలని సూచించారు. పదేళ్లుగా పెండింగ్ లో ఉన్న టీచర్ల పదోన్నతులు, బదిలీలు పూర్తి చేశామని తెలిపారు. ఇంకా బోధన, ఇతర సిబ్బంది సమస్యలు కూడా పరిష్కరిస్తామని వెల్లడించారు. హాస్టళ్లలో సరుకుల సరఫరా సరిగ్గా లేకపోతే టెండర్లు రద్దు చేస్తామని హెచ్చరించారు. కొందరూ చిన్న చిన్న సమస్యలను బూతద్దం లో పెట్టి చూపే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ.. ప్రభుత్వ ఉద్యోగుల స్థైర్యాన్ని దెబ్బ తీసేలా కొందరు వ్యవహరిస్తున్నారు. టీచర్లు, వార్డెన్లు, సిబ్బంది మరింత జాగ్రత్తగా వ్యవరించాలి. మానవత్వాన్ని జోడించి మంచి విద్యను నాణ్యమైన సేవలను అందించాలని సూచించారు. మీ కృషే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది అని మంత్రి సీతక్క తెలిపారు.

## కెటిఆర్‌ను ఇరికించేస్తున్న కౌశిక్‌రెడ్డి..
## తెరమీదకి ఫోన్ ట్యాపింగ్ అంశం



**హైదరాబాద్, :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష బిఆర్ఎస్ టార్గెట్‌గా చెలరేగిపోయారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను ఒక్కొక్కటిగా బయటకి తీశారు. కేసీఆర్ లక్ష్యంగా అవినీతి,అక్రమాలను బయటపెట్టారు.ఇందులో ఫోన్ ట్యాపింగ్ అంశం కూడా ఒకటి. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అక్రమాలు,సుంకిశాల వివాదం వంటివి రేవంత్ వెలుగులోకి తీసుకువచ్చారు. అయితే తెలంగాణ రాష్ట్రాన్ని వరుసగా వరదలు ముంచెత్తుతున్నాయి. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి బయటికి తీసిన అక్రమాలన్నీ తెరమరుగైపోయాయి. గత కొద్ది రోజులుగా అసలేమాత్రం చర్చకు లేకుండా పోయిన ఫోన్ ట్యాపింగ్ అంశం కూడా మరుగున పడిపోయింది.అయితే ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పుణ్యమా అని మరోసారి తెరమీదకొచ్చింది. తన ఫోన్ ను రాష్ట్ర ప్రభుత్వం ట్యాప్ చేస్తోందని, కరీంనగర్ సీపీ ఫోన్ కూడా ట్యాప్ చేసున్నారని ఆయన ఆరోపించారు.ఆయన చేసిన ఆరోపణలు రాష్ట్రంలో కలకలం రేపుతున్నాయి. కౌశిక్ రెడ్డి ఫోన్ ను ప్రభుత్వం ట్యాపింగ్ చేసిందా..? లేదా అనేది అటుంచితే ఆయన లేవనెత్తిన ఈ అంశం బీఆర్ఎస్ ను ఇరుకున పెట్టేలా ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన కీలక నేతలు, జర్నలిస్టుల ఫోన్లను ట్యాప్ చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుతోపాటు మాజీ డిఎస్పీ ప్రణీత్ రావు, రాధా కిషన్ రావు పలువురు అధికారులపై కేసులు నమోదు అయ్యాయి. అయితే, ఇదంతా బీఆర్ఎస్ బాస్ ఆదేశాల మేరకు చేసినట్లుగా రాధకిషన్ రావు చెప్పినట్లుగా ప్రచారం జరిగింది. ఈ కేసుకు సంబంధించి ప్రభాకర్ రావును విచారించిన తర్వాత కేసీఆర్ ను నోటీసులు ఇస్తారనే వాదనలు వినిపించాయి. అనారోగ్య కారణాలను సాకుగా చూపిస్తూ అమెరికాలో ఉంటున్న ప్రభాకర్ రావు మరికొద్ది రోజుల్లోనే స్వదేశానికి రానున్నారని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే కేటీఆర్ అమెరికా వెళ్ళడంపై వివాదం చెలరేగుతోంది. కెటిఆర్ అమెరికా పర్యటనపై అటు కాంగ్రెస్ పార్టీ సైతం తీవ్ర ఆరోపణలు చేస్తోంది.ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుకు కీలక సూచనలు ఇచ్చేందుకే కెటిఆర్ అమెరికా పర్యటనకు వెళ్ళారని విమర్శలు వస్తున్నాయి.ఈ విమర్శలు కొనసాగుతుండగా పాడి కౌశిక్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ అంటూ వాయిస్ వినిపించడంతో గత ఫోన్ ట్యాపింగ్ అంశం మళ్ళీ తెరమీదకి వచ్చింది. ప్రెస్‌మీట్ పెట్టిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి జనాల్లో చర్చ లేకుండా పోయిన ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని చర్చకు పెట్టి.. కేటీఆర్ ను బుక్ చేశారన్న టాక్ నడుస్తోంది.దీంతో బీఆర్ఎస్ శ్రేణులు మరోసారి ఉలిక్కిపడ్డాయి. ఈ నెలలోనే ప్రజల్లోకి రావాలని కెసీఆర్ ప్లాన్ రెడీ చేసుకుంటుండగా కౌశిక్‌రెడ్డి రూపంలో మరోవివాదం చుట్టుముట్టింది.దీని పర్యవసానం ఎలా ఉంటుందో చూడాలి మరి.

# ఏది ధర్మం.. దేనికి రక్షణ?



చట్టం విరుద్ధం కానంత వరకు ఎవరేమి చేయాలో, ఎవరేం తినాలో చెప్పడానికి వేరొకరికి ఏమి హక్కు ఉంటుంది? కొద్దిరోజుల వ్యవధిలో హర్యానాలో వరసగా జరిగిన రెండు విచక్షణా రహిత హత్యలు ఆ మౌలిక ప్రశ్ననే మరోమారు ముందుకు తెచ్చాయి. ధర్మం పేరిట విద్వేషాన్ని నింపుకొని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకొంటున్న స్వయం ప్రకటిత గోరక్షకులతో దేశానికున్న ముప్పును గుర్తుచేశాయి. పన్నెండో తరగతి చదువుతున్న 19 ఏళ్ళ టీనేజ్ కుర్రాడు ఆర్యన్ మిశ్రా హర్యానాలోని ఆగస్ట్ 24న మిత్రులతో కలసి కారులో వస్తుండగా, గోమాంసం రవాణా చేస్తున్నాడనే అనుమానంతో సాయుధ మూకలు 50 కిలోమీటర్ల దూరం ఛేజ్ చేసి మరీ, ఫరీదాబాద్ వద్ద అతణ్ణి కాల్చి చంపిన ఘటన అమానుషం. అలాగే, గొడ్డుమాంసం తింటున్నాడనే అనుమానంతో ఆగస్ట్ 27న చరీ? దాద్రీ వద్ద 26 ఏళ్ళ వలస కార్మికుడు సబీర్ మాలిక్‌ను కొందరు సోకాల్డ్ ధర్మపరిరక్షకులు కొట్టి చంపిన తీరు నిర్ఘాంతపరుస్తోంది. సాక్షాత్తూ హర్యానా సీఎం సైతం 'సెంటిమెంట్లు దెబ్బతింటే, ఎవరినైనా ఎలా ఆపగల'మంటూ బాధ్యతారహితంగా వ్యాఖ్యానించడం దీనికి పరాకాష్ఠ. ఇలాంటి పాలక వర్గాల భావజాలం కారణంగానే దాదాపు దశాబ్ద కాలంగా దేశంలో గోరక్షణ పేరిట హింస సాధారణమైపోయింది. సోమవారం మహారాష్ట్రలో ఓ రైలులో పశుమాంసం తీసుకెళు తున్న ఓ వృద్ధుడిపై మూకదాడి అందుకు మచ్చుతునక. అయితే, తాజా దాడులు మైనారిటీలపై హింస పెచ్చరిల్లుతున్న వైనాన్ని పట్టిచూపడమే కాక, ఈ మతపరమైన అసహనంపై విస్తృత చర్చను లేవనెత్తాయి. ఫరీదాబాద్ ఘటనలో చనిపోయింది అమాయక హిందువంటూ రచ్చ చేస్తున్న వాళ్ళు ఆ పోయిన ప్రాణాలు ముస్లిమ్‌వైనా ఇలాగే స్పందిస్తారా అన్నది ధర్మసందేహం. అప్పుడే ఇలా స్పందించి ఉంటే, దేశంలో అసలు గోరక్షణ పేరిట పరిస్థితులు ఇంత దూరం వచ్చేవి కావేమో! ప్రధాని మోదీ సైతం పశువుల వ్యాపారులపై, పశు మాంసం తినేవారిపై దాడులను గతంలో ఖండించక పోలేదు. కానీ, నోరొకటి మాట్లాడుతుంటే నొసలొకటి చెబుతున్నట్టుగా... అధికార బీజేపీ ఊదరగొ డుతున్న హిందూ జాతీయవాదం గోరక్షణ పేరిట దాడుల్ని పెంచిపోషించిందన్నది నిష్ఠురసత్యం. ఆర్యన్ ఘటనపై నిరసనలు వెల్లువెత్తే సరికి, ప్రభుత్వం సైతం దిద్దుబాటు చర్యలకు దిగకతప్పలేదు. ఛాందసవాద గోరక్షకుల జాబితా సిద్ధం చేస్తున్నట్టు పోలీసులు గురువారం ప్రకటించారు. గతంలోకి వెళితే, 2012- 2018 మధ్య కాలంలో గోరక్షణ పేరిట దేశవ్యాప్తంగా 120 దాకా హింసాత్మక ఘటనలు నమోదయ్యాయి. ఆ హింసలో 45 మంది ప్రాణాలు కోల్పోయారు. అప్పుడు కూడా అత్యధిక ఘటనలు ఉత్తర ప్రదేశ్‌లోనే జరగడం గమనార్హం. గడచిన ఏడెనిమిదేళ్ళుగా ఉత్తర ప్రదేశ్‌లోనే కాక హర్యానా, బిహార్, రాజస్థాన్, జార?ండ్ తదితర అనేక ఉత్తరాది రాష్ట్రాల్లో గోసంర క్షకుల పేరిట హింస పెచ్చరిల్లుతూ వస్తోంది. ఈ 'గోరక్షక ముఠాల' దాడులు భారత రాజ్యాంగ మౌలిక సూత్రాలనే దెబ్బతీస్తున్నాయి. నిజానికి, 19వ శతాబ్దం ద్వితీయార్థం నుంచే మన దేశంలో గోహత్యపై చర్చ, అడపాదడపా హింస సాగుతూనే వచ్చాయి. 'హిందువేతరులపై హిందూ ధర్మాన్ని రుద్ద కూడద'ని దేశ విభజన సందర్భంగా సాక్షాత్తూ గాంధీ సైతం నొక్కిచెప్పాల్సి వచ్చింది. భారతదేశం లౌకికవాద గణతంత్ర రాజ్యమనే స్ఫూర్తిని నిలబెట్టడం కోసం రాజ్యాంగ ముసాయిదా రూపకల్పన సంఘం సైతం గోరక్షణను తమ డ్రాఫ్టులో చేర్చలేదు. గోరక్షణను ప్రాథ మిక హక్కుగా చేర్చాలన్న వాదనను తోసిపుచ్చి, దాన్ని ఆదేశిక సూత్రాల్లోనే చేర్చారని చరిత్ర. భారత ప్రజాస్వామ్య సౌధాన్ని నిర్మించిన మన పెద్దలు వివేకంతో వ్యవహరించి, మెజారిటీ ప్రజల ఒత్తిడికి తలొగ్గలేదు. భావోద్వేగభరిత ధార్మిక అంశాల కన్నా దేశంలోని లౌకికవాద చట్టాన్ని సమున్నతమని చేతలతో చాటారు. హిందూ ధర్మంలో గోవును పవిత్రమైనదిగా పూజిస్తాం. తప్పు లేదు. మరి, అదే ధర్మం మనిషిలో దేవుణ్ణి చూడమన్న మాటను గౌరవించవద్దా? దాదాపు 24 రాష్ట్రాల్లో గోవుల అక్రమ అమ్మకం, వధను నిషేధిస్తూ రకరకాల నియంత్రణలున్నాయి. కానీ, వీటిని అడ్డం పెట్టుకొని కొన్ని అతివాద బృందాలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని, హత్యలకు పాల్పడడం, మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టి, విద్వేషాలు పెంచడం సహిద్దామా? భరిద్దామా? ఈ రకమైన హిందూ జాతీయవాదంతో దేశం ఎటు పోతుంది? దేశంలోని 20 కోట్ల పైగా ముస్లిమ్‌లను వేరుగా చూస్తూ, ఈ సమాజంలో తాము మరింత మైనారిటీలుగా మిగిలిపోయామనే భావన కల్పించడం సామాజిక సమైక్యతను దెబ్బతీయదా? అది పొరుగున పొంచిన శత్రువులకు ఊతం కాదా సంఘమంటేనే విభిన్న వర్గాలు, భావాలు, సంస్కృతులు, అలవాట్ల సమ్మేళనమనే ప్రాథమిక అంశాన్ని అందరూ గుర్తెరిగేలా చేయాలి. వైమనస్యాలు పెంచి సామరస్యాన్ని దెబ్బతీస్తే మొదటికే మోసం. అందులోనూ మూగజీవాల్ని అడ్డం పెట్టుకొని ప్రదర్శిస్తున్న మతోన్మాదం రాజకీయ ప్రేరేపితమైనది కావడం పెను ప్రమాదఘంటిక. రాజ్యాంగ నైతికతకే విఘాతం కలిగిస్తున్న ఈ చర్యలతో చివరకు సత్ పౌరులనూ, అమాయకులనూ హింసించడం మరింత విషాదం. సుప్రీమ్ కోర్ట్ సైతం ఈ రకమైన హింసను సహించరాదని పదే పదే ఆదేశించినా, పాలకవర్గ రాజకీయాలకు ఆశ్రితులైన దోషులు తప్పించుకుంటూనే ఉన్నారు. స్థానిక నేతలుగా ఎదిగి, చట్టసభల్లో స్థానం సంపాదించు కొని, ప్రజాస్వామ్య విలువల్ని పరిహాసప్రాయం చేస్తున్నారు. పశువుల్ని కాపాడే మిషతో మనిషే మృగంగా మారుతున్న ఈ ధోరణికి ఇకనైనా పాలకులు అడ్డుకట్ట వేయాలి. తాత్కాలిక రాజకీయ ప్రయోజనాలకై దీన్ని ఇలాగే వదిలిస్తే ఆఖరికి ఆవుల రక్షణ పేరిట ఆటవిక రాజ్యం నెలకొంటుంది.

## కశ్మీర్‌లో ఎస్సీ, ఎస్టీ ఓట్లపై కన్ను
### పహాడీలు, వాల్మీకులకు ఎస్టీ హోదా
### మోదీ సర్కార్ ఎత్తుగడ

# పార్టీల 'పహాడీ' రాజకీయాలు




జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను తేల్చడంలో ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల వారి ఓట్లే కీలకంగా మారే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. జమ్మూ కశ్మీర్‌లో ప్రబల శక్తిగా ఎదిగేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాల ఫలితంగా స్థానిక రాజకీయాల్లో ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ స్థానాలదే మున్ముందు కీలక పాత్రగా మారవచ్చని అంటున్నారు. జమ్మూ కశ్మీర్‌లో దశాబ్ద కాలం అనంతరం అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ ఒకటో తేదీల్లో మూడు విడతల్లో పోలింగ్ జరగనుంది. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను, ఆ ప్రాంతానికి ప్రత్యేక ప్రతిపత్తి కల్పిస్తున్న ఆర్టికల్ 370ను రద్దు చేశాక జరుగుతున్న తొలి ఎన్నికలివి. దాంతో ఫలితాలపై అందరి దృష్టి నెలకొని ఉంది. ఈ పదేళ్లలో స్థానిక రాజకీయ ముఖచిత్రం సమూలంగా మారిపోయిందనే చెప్పాలి. కాంగ్రెస్ మాజీ దిగ్గజం గులాం నబీ ఆజాద్ డీపీఏపీతో పాటు పీపుల్స్ కాన్ఫరెన్స్, అప్నీ పార్టీ వంటి నయా రాజకీయ పక్షాలు పుట్టుకొచ్చాయి. 2022లో చేపట్టిన నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ ద్వారా అసెంబ్లీ స్థానాల సంఖ్య 87 నుంచి 90కి పెరిగింది. ఇదేమీ పెద్ద పెరుగుదలగా కనిపించకపోయినా, ముస్లిం మెజారిటీ కశ్మీర్‌తో పోలిస్తే హిందూ ప్రాబల్య జమ్మూ ప్రాంతంలో ఎక్కువ సీట్లు పెరిగేలా మోదీ సర్కారు జాగ్రత్త పడింది. మొత్తం 90 అసెంబ్లీ స్థానాల్లో 9 ఎస్సీలకు, 7 ఎస్టీలకు రిజర్వ్ చేశారు. దాంతో జమ్మూ కశ్మీర్ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే గుజ్జర్లు, పహాడీ తదితర సామాజిక వర్గాల ప్రాధాన్యం మరింత పెరిగింది. గత ఫిబ్రవరిలో దాదాపు 16 లక్షల మంది పహాడీ జాతులను కొత్తగా ఎస్టీ జాబితాలో చేరుస్తూ మోదీ సర్కారు వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. ఇది అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ లబ్ధి కోసం చేపట్టిన ఫక్తు రాజకీయ చర్య అని విపక్షాలు అప్పుడే విమర్శించాయి. ఎందుకంటే సంచార పశు పోషక జాతులైన గుజ్జర్లూ, బాకర్వాల్‌లు సాంప్రదాయికంగా కాంగ్రెస్ మద్దతుదారులు. వారిని తనకేసి తిప్పుకోవడం సులువు కాదన్నది బీజేపీ భావన. అందుకే ఉరీ, కర్నాహ్, బారాముల్లా వంటి ప్రాంతాల్లో సంఖ్యాధికులైన పహాడీల ఓట్లపై పార్టీ కొంతకాలంగా కన్నేసింది. వీరు నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ), పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పీడీపీ) వంటి స్థానిక పక్షాలను బలపరుస్తుంటారు. ఎస్టీ జాబితాలో చేరిన కారణంగా వాళ్లకిప్పుడు బుధాన్, సూరజ్ కోటే, రాజౌరీ వంటి ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసే అవకాశం కలిగింది. ఇది వారి ఓట్లను తమవైపు మళ్లిస్తుందని బీజేపీ ఆశ పడుతోంది. పహాడీలతో పాటు వాల్మీకి తెగవారిని తమవైపు తిప్పుకునేందుకు బీజేపీ శాయశక్తులా ప్రయత్నిస్తోంది. వాల్మీకులకు తాజాగా ఎస్టీ హోదా కల్పించారు. ప్రతి ఓటూ కీలకమే అయిన జమ్మూ కశ్మీర్‌లో ఏ అవకాశాన్నీ వదలరాదని బీజేపీ పట్టుదలగా ఉంది. 9 ఎస్టీ స్థానాల్లో ఐదు పీర్ పంజల్ బెల్ట్‌లోని రాజౌరీ – పూంచ్ ప్రాంతంలోనే ఉన్నాయి. ఇవన్నీ తన ఖాతాలోనే పడతాయని అంచనా వేస్తోంది.

గుర్రుగా గుజ్జర్లు

పహాడీ, వాల్మీకి జాతులకు ఎస్టీ హోదా ఇవ్వడంతో గుజ్జర్లలో ఆగ్రహజ్వాలలు ఎగసిపడుతున్నాయి. 15.6 లక్షలకు పైగా ఉన్న వీరు ఇప్పటిదాకా జమ్మూ కశ్మీర్‌లో 10 శాతం ఎస్టీ రిజర్వేషన్లకు పూర్తి హక్కుదారులు. వాటినిప్పుడు పహాడీ, వాల్మీకులతో పంచుకోవాల్సి వస్తుండటంపై వారిలో ఆగ్రహం వ్యక్తమవుతోంది. అలాగని ఈ వర్గాలు నమ్ముకున్న కాంగ్రెస్ కూడా 16 లక్షల జనాభా ఉన్న పహాడీ, వాల్మీకులను కాదని వీరికి మద్దతుగా పూర్తిస్థాయిలో గళం విప్పే పరిస్థితుల్లో లేదు. మారిన రిజర్వేషన్ల అనంతరం జమ్మూకశ్మీర్ రాజకీయాలపై ఎస్సీ, ఎస్టీల ప్రభావం ఏ మేరకు ఉంటుందనేది అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో తేటతెల్లం కానుంది.

# హైడ్రా.. సాహసోపేతమైన చర్య!



చెరువుల ఆక్రమణలపై హైడ్రాతో పంజా విసిరిన సీఎం రేవంత్ రెడ్డి ధైర్యసాహసాలను సీపీఐ నారాయణ వంటి సీనియర్ కమ్యూనిస్టు నేతలు అభినందిస్తూనే.. ఈ సాహసం అత్యంత ప్రమాదకరమైందని సూచించడం చర్చనీయాంశం. ఎందుకంటే, కంటిసైగతో ప్రభుత్వాలను తలకిందులుగా మార్చే బడా రాజకీయ నాయకులు.. పారిశ్రామిక వేత్తలు.. సినీనటులు చెరువులను ఆక్రమించి చేపట్టిన భవంతులను నేలమట్టం చేయడం మాటలతో చెప్పినంత తేలిక కాదు. కానీ మాటల్లో కాదు చేతల్లో చూపుతున్నారు రేవంత్ రెడ్డి. పులిమీద స్వారీ చేసినా, పులి మీద నుండి దిగినా దాని నుండి ప్రమాదాన్ని ఎదుర్కొనే మనోధైర్యం ఉండాలి. అవసరమైతే పులితో పోరాడే సత్తా ఉండాలి. లేదంటే పులిని మచ్చిక చేసుకునే చాకచక్యం అయినా ఉండాలి. హైడ్రాతో అక్రమార్కులపై యుద్ధానికి దిగిన సీఎం రేవంత్ రెడ్డికి ఆ ధైర్యం, ఆ చాకచక్యం, ఈ గుండె నిబ్బరం ఉన్నాయి. ఈ దృష్టి లేకుండా ఆయన ఇంత రిస్క్ తీసుకోలేదనిపిస్తోంది. సీపీఐ జాతీయ నేత నారాయణ అన్నట్లు పులిమీద సవారీ చేసినంత కాలం ఇబ్బంది ఉండదు. ఒక్కసారి పులిమీది నుండి కిందకు దిగితే పులికి ఆహారంగా మారక తప్పదనేది జీవిత సత్యం. చెరువుల్లో ఆక్రమణలు తొలగించడం ఆషామాషి కాదు. గడిచిన మూడు దశాబ్దాల కాలంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 180కి పైగా ఉన్న చెరువుల ఆక్రమణ యథేచ్ఛగా సాగింది. చెరువులను చెరపట్టిన రియల్టర్లు బహుళ అంతస్థుల భవనాలను కట్టి ఫ్లాట్లుగా అమ్మి సొమ్ము చేసుకున్నారు. ఇక సంపన్నులైన రాజకీయ నాయకులు.. పారిశ్రామికవేత్తలు మేమేమీ తక్కువ కాదంటూ చెరువులు... బఫర్ జోన్లలో ఫామ్ హౌజ్‌లు..పరిశ్రమలు.. కాలేజీలు కట్టుకున్నారు.

### గత పాలకులు ఎందుకు పట్టించుకోలేదు?

మూడు దశాబ్దాల కాలంలో ముఖ్యమంత్రులుగా చేసిన నాయకులు చెరువుల ఆక్రమణను ఎందుకు అడ్డుకోలేకపోయారు? అసలు ఆయా సీఎంల అండదండలతోనే ఎంతోమంది చెరువులను అడ్డదిడ్డంగా ఆక్రమించి నిర్మాణాలను చేపట్టారనే ఆరోపణలూ ఉన్నాయి. సరే ఒకవేళ కాదనుకుందాం. మరి హైదరాబాద్ నగరంలో వరదలను నివారించేందుకు నిర్మించిన చెరువులు ఆక్రమణకు గురవుతుంటే ఆయా ప్రభుత్వాలు ఎందుకు పట్టించుకోలేదు? పశ్చిమభాగం నుండి తూర్పు దిశగా మూసీ, ఈసీ నదులు ప్రవహిస్తుంటాయి. ఈ రెండు నదులతో పాటు ఇతర వాగులు పొంగిపొర్లడంతో 1908లో హైదరాబాద్ వరద ముంపుకు గురైంది. ఆ వరదలను దృష్టిలో పెట్టుకుని అప్పటి నిజాం మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఆధ్వర్యంలో నగరం చుట్టూ వందలాది గొలుసు కట్టు చెరువులను తవ్వించారు. ఒక చెరువు నిండితే వరద మరో చెరువుకు చేరుకునెలా... ఇట్లా వరద హైదరాబాద్‌ను ముంచెత్తకుండా చర్యలు తీసుకున్నారు. అట్లాగే ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌ల పేరిట రెండు తాగునీటి జలాశయాలను నిర్మించడం ద్వారా హైదరాబాద్ వరద ముంపు సమస్యకు పరిష్కారం కల్పించారు. కానీ.. ఆ చెరువులు ఆక్రమణకు గురవ్వడంతో నేడు చిన్నపాటి వర్షానికే వరద ముంపు నగర ప్రజలను ఇబ్బంది పెడుతోంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని కల్పించేందుకే సీఎం రేవంత్ రెడ్డి చెరువుల ఆక్రమణపై దృష్టి పెట్టారు.

### ప్రభుత్వానికి పెరుగుతున్న మద్దతు!

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా ద్వారా కట్టడాలను కూల్చి వేస్తున్నారని హరీష్ రావు, కేటీఆర్‌ల ఆరోపణ. కానీ రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న కాలంలోనే ఎన్ కన్వెన్షన్ ఆక్రమణపై అసెంబ్లీ సభలో ప్రస్తావించారు. నేడు హైదరాబాద్ ప్రజలను వరద సమస్య నుండి విముక్తి చేసేందుకు చెరువుల ఆక్రమణలను తొలగిస్తుంటే రాజకీయంగా భయానక వాతావరణం నెలకొంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలిసారిగా ఇటువంటి సాహెూసోపేత నిర్ణయం తీసుకున్న రేవంత్ ప్రభుత్వం తీరును ఇప్పటికే మెజారిటీ ప్రజలు మెచ్చుకుంటున్నారు.

### ఈ వ్యయాలను రాబట్టుకోవాలని..

ఎన్ కన్వెన్షన్ కూల్చివేత తరువాత అనేక చెరువుల్లో వెలిసిన అక్రమ కట్టడాలపై హైడ్రాకు ఫిర్యాదుల వరద తాకిడి మొదలైంది. కేవలం జీహెచ్ఎంసీ పరిధిలోనే కాకుండా జంట జలాశయాల పరిధిలోని 111 జీవో లోపల కూడా ఆక్రమణలు తొలగించాలనే ఫిర్యాదులు వస్తున్నాయి. దీనికి తోడు హైడ్రా రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలనే డిమాండ్ కూడా పెరుగుతోంది. అయితే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 180 చెరువుల్లోని ఆక్రమణలను తొలగించడానికే హైడ్రాకు చాలా సమయం పట్టే అవకాశం ఉంది. చెరువుల్లో ఆక్రమణలు కూల్చడం, ఆ తరువాత శిథిలాలను అక్కడి నుండి తరలించడం కోట్ల రూపాయల డబ్బుతో కూడుకున్న వ్యవహారం. ఇక శిథిలాల తొలగింపు స్వంతంగా చేపట్టడం హైడ్రాకు ఆర్థికపరంగా సాధ్యమయ్యే అవకాశం లేదు. కాబట్టే ఆక్రమణలు చేసి నిర్మాణాలు చేపట్టిన వ్యక్తుల నుండే రెవెన్యూ రికవరీ చట్టం ద్వారా కూల్చివేతలు, శిథిలాల తొలగింపు వ్యయాలను రాబట్టాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ భావిస్తున్నారు. ఇదే అంశాన్ని సీఎం, మంత్రులతో చర్చించనున్నారు. అయితే ఈ కూల్చివేతల్లోని న్యాయపరమైన అంశాల్లో ఉన్నత న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు ఇస్తూ వచ్చినట్లయితే గ్రేటర్ పరిధిలో కూల్చివేతలు పూర్తి కావడానికి యేడాది, రెండేళ్లు పట్టే అవకాశం ఉంటుంది.

### కూల్చివేతల్లో మతోన్మాదమా..?

దమ్ముంటే ఎంఐఎం ఎమ్మెల్యేలు నిర్మించిన కళాశాల భవంతులను కూల్చాలని బీజేపీ ఎమ్మెల్యేలు మతం రంగును పులిమినా, హైడ్రా వెనుకడుగు వేయలేదు. ఆ కట్టడాలపై హైడ్రా నోటీసులు జారీ చేసింది. మరి ఇప్పుడు హైదరాబాద్‌లోని చెరువుల్లో వెలిసిన అక్రమ కట్టడాల కూల్చివేత విషయంలో ప్రభుత్వానికి అండగా నిలిచే దమ్ము బీజేపీ నాయకులకు ఉందా? ఎందుకంటే... ఓ వర్గం కట్టడాల కూల్చివేత విషయంలో గొంతు విప్పుతున్న కమల దళం.. బడా పారిశ్రామిక వేత్తలు, రాజకీయ నాయకుల నిర్మాణాలను కూల్చాలని డిమాండ్ చేయగలుగుతుందా? బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు, కొండా విశ్వేశ్వర్ రెడ్డిలు మాత్రం ఆక్రమణలను కూల్చాల్సిందే. అడ్డుకోవాలని ప్రయత్నించే వారిపైనా బుల్డోజర్లు నడపాల్సిందే అని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం చేపడుతున్న కూల్చివేతలను ప్రశంసిస్తున్నారు. కానీ గ్రేటర్ పరిధిలో 180 చెరువుల్లో 15వేలకు పైగా ఆక్రమణలు జరిగితే.. ఎంఐఎం నేతలు ఆక్రమించి నిర్మించిన కేవలం రెండు మూడు చెరువుల విషయంలో ప్రత్యేకించి డిమాండ్లు చేయడాన్ని మతోన్మాదాన్ని రెచ్చగొట్టడం కాకుండా ఏ రకంగా అర్థం చేసుకోవాలి? హైడ్రా కూల్చివేతల విషయంలో నాపై ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ఎదుర్కొంటాం.. వెనక్కి తగ్గేది లేదు అని సీఎం వ్యాఖ్యానించడం ద్వారా ఆయన అక్రమార్కుల గుండెల్లో బాంబులు పేల్చారు.